

# రైతు మార్కెట్లో రైతులకే పెద్దపీట

**రైతులు నేరుగా కూరగాయల వ్యాపారం చేసేలా చర్యలు**

**అగ్రికల్చర్ మార్కెట్ స్థలంలో షెడ్లు, ప్లాట్ ఫామ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 04, డిసెంబర్ 2024 | 16 పేజీలు









# పురుగు మందుల వ్యాపారంలో పచ్చి దగా

**ఉమ్మడి జిల్లాలో రూ.200 కోట్ల వ్యాపారం**

**కోట్లు దండుకుంటున్న వ్యాపారులు**

**అప్పుల పాలవుతున్న అన్నదాతలు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** పంటలపై మా మందులను పిచికారి చేయండి... క్షణాల్లో పైర్లకు సోకిన, పైర్లను పట్టి పీడిస్తున్న పురుగులు మటాష్... మా కంపెనీ ఫెస్టిసైడ్స్ వాడండి... తెగుళ్లు మటుమాయమైపోతాయి... రెట్టింపు దిగుబడి వస్తోంది అంటూ ఎటు చూసినా పురుగు మందులు, పంటలకు సోకిన తెగుళ్ల నివారణ కంపెనీల ఊకదంపుడు ప్రచారాలతో రైతులను మభ్యపెడుతూ డబ్బు దండుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు కొందరు వ్యాపారులు... ఏటికి ఏటికి దిగుబడులు పెరగకపోగా అప్పల ఊబిలో కూరుకుపోయి రైతులు దివాళా ముంచుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏటా వంద కోట్లకు పైగా పురుగు మందుల వ్యాపారాన్ని నిర్వహిస్తూ అన్నదాతను నిలువు దోపిడి చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 9.50లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. వాటిలో ప్రధానంగా వాణిజ్యపంటలైనా, పత్తి, మిర్చిలతో పాటు వరి, మొక్కజొన్న, కంది, పెసర, కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా

వివరాలు 2లో..



# ఈ డ్రెయిన్ పనులు.. అస్తవ్యస్తం



**నాణ్యతా ప్రమాణాల్లో పెల్లుబుకుతున్న ఆరోపణలు**



**అశ్వారావు పేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన స్థానంలోని భద్రాచలం రోడ్‌లో జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణ పనులపై ఈ రహదారి వెంబడి ఉన్న వ్యాపారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అడుగడుగునా అవినీతి పేట్రేగిపోతున్నదని వారు ఆరోపిస్తున్నారు. పరిస్థితి కూడా అందుకు అద్దం పడుతున్నదనే

- రూ.కోట్ల విలువైన పనులపై వ్యాపారుల అసంతృప్తి
- అశ్వారావుపేట హెడ్‌క్వార్టర్‌లో అభాసుపాలవుతున్న ఆర్అండ్‌బి
- సెంట్రింగ్‌లు పెట్టుకోవాలంటూ బలవంతం
- కాల్వలపై కాంక్రీట్ పనులకు స్టీల్ ఎవరివ్వాలి
- తవ్విన మట్టి అమ్ముకుంటున్నారంటూ ఫిర్యాదులు
- అక్రమాన్ని సహించనంటున్న డిఈఈ శ్రీనివాస్

2 లో..

# మా ధాన్యాన్ని.. కొనే దిక్కేలేదా?

2 లో..

**పెనుబల్లి, ప్రభాతవార్త**

కాటాలు వేసే దిక్కులేక ఆరుగాలం శ్రమించిన ధాన్యం కాటాలు వేసే దిక్కులేదు. మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో సుమారు 200 మంది రైతులు ఆరుగాలం శ్రమించి, ప్రకృతిని ఎదురించి, లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట

- నెల రోజులుగా కల్లంలోనే వేలాది బస్తాల ధాన్యం నిల్వ
- వరుణుడికి భయపడుతూ బిక్కుబిక్కుమంటున్న రైతాంగం
- అధికారుల చుట్టూ తిరగలేక ఆవేదన చెందుతున్న రైతులు
- అధికార ప్రతిపక్షాల మధ్య ఆధిపత్య పోరుతో రైతాంగానికి కష్టాలు..
- ఆవేదన వ్యక్తం చేస్తున్న ఏరుగట్ల గ్రామ రైతాంగం..

# మెగా ఫుడ్ పార్కును సందర్శించిన కలెక్టర్

సత్తుపల్లి డిసెంబరు 3 ప్రభాత్‌వార్త



16వ పేజీలో...

# పురుగు మందుల వ్యాపారంలో పచ్చి దగా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం అర్బన్, కొణిజర్ల, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, బోనకల్లు, చింతకాని, ఎర్రుపాలెం,ఏన్కూరు, జూలురుపాడు, భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ప్రధానంగా వాణిజ్య పంటలైన పత్తి, వరిని సాగు చేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో చెరువులు, బావులు, బోర్లు, వైరా లంకాసాగర్, బేతుపల్లి, పెద్దవాగు, నాగార్జున సాగర్ ఎడుమ కాలువ క్రింద వరి పంటలను సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఖరీఫ్ కొద్ది మొత్తంలో, రబిలో అధిక మొత్తంలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. ఈ పంటలకు సోకుతున్న చీడ పీడ నివారణలపై ఏటా రైతులు, పురుగు మందులపై రూ.200 కోట్లకు పైగానే ఖర్చు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 950 పైచీలకు పైగా పురుగు మందుల షాపులు ఉన్నాయి. వీటి ద్వారా రైతులకు వ్యాపారులు పోటి పడి పురుగుమందులను అంటగడుతూ నిలువునా మోసగిస్తున్నారు. అధిక దిగుబడుల కోసం ఆరాటపడుతున్న రైతులకు అవసరం లేని మందులు కల్తి మందులు అంటగట్టి సంస్థలు కొంత మంది వ్యాపారులు కోట్లాది రూపాయలు గడిస్తుంటే వాటి కోసం బోల్డెంత వ్యయం చేసి ఆదాయం లేక రైతులు అప్పులు పాలవుతున్నారు. కోట్లాది రూపాయల మేర విస్తరిస్తున్న ఈ వ్యాపారంలో నాణ్యత లోపాన్ని ప్రభుత్వ చట్టాలు, అధికార తనిఖీలు ఏమిచేయలేకపోతున్నాయి.అప్పుడప్పుడు రైతు సంఘాలు, ఆందోళన ఫలితంతో వ్యవసాయ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి కొంత మంది అధికారులు మాత్రం వ్యాపారుల నుంచి తమ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో రైతులు వాణిజ్య పంటలు సాగు పెంచడం కోసం వాటి కోసం పురుగు మందులు ఎక్కువగా వాడుతున్నారు. ఆయా పురుగు మందులు కంపెనీల ప్రకటనలకు ఆకర్షతీలవుతున్న రైతులు లక్షలాది రూపాయలు ఖర్చుచేసి చీడ పీడల నివారణ పోకపోగా దిగుబడులు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 3.50లక్షల ఎకరాల్లో పత్తి, 70వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేస్తారని అంచనా. ఎక్కువగా ఈ రెండు పంటలకే రైతులు పురుగు మందులు వాడుతున్నారు. అలాగే మునుపెన్నడు లేని విధంగా వరికి కాండం తొలుసు, దోమపోటు వంటి రోగాలు పెరగడంతో వాటికి కూడా రైతులు అధిక మొత్తంలో ఖర్చు చేస్తున్నారు. రెండేళ్లక్రితంతో పోలిస్తే ఈ వ్యాపారంలో ఆదాయం అధికంగా ఉండటంతో పట్టణ ప్రాంతాల నుంచి మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లోని పురుగు మందుల విక్రయ దుకాణాలు జోరుగా వెలిసి మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాన్ని విరాజిల్లుతూ రైతుల జేబులను ఖాళీ చేస్తున్నారు. పురుగు మందుల్లో కొన్నింటిలో కల్తిపెరిగిపోయి నాణత్య లోపించి రైతుల జేబులను గుల్ల చేయడమే తప్ప రైతులకు ఆదాయం చూపడం లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో 75 రకాలకుపైగా చీడపీడల నివారణ మందులు పలు రకాల కంపెనీల మందులు చలామణిలో ఉన్నాయి. లాభం ఎక్కువగా ఉండే మందులను విక్రయిస్తూ రైతులను కొల్లగొడుతున్నారు.

**- మామూళ్ల మత్తులో వ్యవసాయశాఖ-**

కొందరు వ్యాపారులు రైతులకు నాణ్యత లేని పురుగు మందులను అంటగడుతూ మోసానికి గురి చేస్తున్నప్పటికి వ్యవసాయ శాఖ అధికారులు నిఘాపెట్టి కట్టడి చేయాల్సిపోయి కొందరు అకారులు మాముళ్ల మత్తులో జోగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందుగానే వ్యాపారులకు కొందరు అధికారులు సమాచారం ఇచ్చి శాంపిల్స్‌ను దుకాణాల నుంచి సేకరించి నాణ్యతకు పంపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికైనా నిఘాను ఏర్పాటు చేసి పురుగు మందుల విక్రయాల్లో జరుగుతున్న మోసాన్ని నివారించి అన్నదాతకు అండగా నిలవాలని వివిధ రాజకీయపక్షాలు, రైతు సంఘాలు కోరుతున్నాయి.

# ఈ డ్రెయిన్ పనులు అస్తవ్యస్తం

**(మొదటి పేజీ తరువాయి..)**

చెప్పాలి. రూ.కోట్ల విలువైన ప్రజాహిత పనులివి. ఎన్నేళ్ళగానో పట్టణ ప్రజలంతా కళ్లల్లో వత్తులు పెట్టుకుని రహదారి విస్తరణకోసం ఎదురు చూస్తున్న మహత్తర కార్యమిది. మరి ఇంత ప్రాధాన్యతగల వర్కు విషయంలో ఎక్కడ ఏమాత్రం లోపం జరిగినా పట్టణం సహించదు. పట్టణమే కాదు మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ఈ మెయిన్‌రోడ్‌ని నిత్యం వాడుకుంటారు. కాబట్టి అందరి దృష్టీ దీనిమీదే ఉండటంలో ఆశ్చర్యం లేదు. సరే.,ఇంతకీ ఇక్కడ జరుగుతున్నదేంటో విశ్లేషిద్దాం.

**ఇది గోదారి ఇసుకేనా డిఈఈ గారూ..**

డ్రెయిన్ నిర్మాణ పనులకోసం గోదావరి ఇసుకను ఎస్టిమేషన్‌లో లీడ్ చేశారు. కానీ వీళ్ళు వాడుతున్నది లోకల్ వాగుల్లోనిది. ఇందులో మట్టిశాతం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఎరుపురంగులో కనిపిస్తుంది. ఓ అధికారి మంగళవారం నాడు స్వయంగా స్పాట్‌లో దీన్ని గుర్తించి గట్టిగా నిలదీస్తే అక్కడున్న కాంట్రాక్టర్‌సార్ గుమాస్తా డబాయించాడని ఓ వ్యాపారి ప్రభాతవార్తకు చెప్పారు. "ఫర్వాలేదు సార్..వాగులో ఇసుకైనా ఇది సూపర్‌సార్..ఇప్పుడు రెడ్‌కలరున్నప్పటికీ ఎండొచ్చి ఆరితే మీక్కావాల్సిన వైట్ కలర్ వచ్చేస్తుంది సార్" అంటూ అధికారికే జర్క్ ఇచ్చాడట. అంటే వీళ్ళెంత ముదిరిపోయారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే చాలావరకూ పని జరిగింది. ఆ కాంక్రీటంతా స్థానిక ఇసుకే. ఎప్పుడైనా ఎక్కడైనా పగులగొట్టి క్వాలిటీ చెక్ చేస్తే దొరికిపోరూ. గోదావరి ఇసుకకూ.,వాగుల్లోని దానికీ నాణ్యతలో ఎంత తేడా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకేగా డిపార్ట్‌మెంట్ తన ఎస్టిమేషన్‌లో లీడక్కడిచ్చేదీ. అడిగే దిక్కులేదు. ఎవడైనా అడిగితే అసలు డిపార్ట్‌మెంట్‌లో డబ్బేలేదు మేం వడ్డీలకు తెచ్చి పనులు చేస్తున్నాం. అంటూ వీళ్ళేదో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వాళ్ళలా బిల్డప్పులొకటీ.

**బెడ్‌లో వెట్‌మిక్స్ :**

డ్రెయిన్ నిర్మాణానికి తొలిదశలో అడుగున



వెట్‌మిక్స్ పోసేస్తున్నారు. నిజానికి ఈ 6అంగుళాల బెర్త్ కోసం ఇసుక, 40ఎంఎం మెటల్, సిమెంట్‌ని వినియోగిస్తే తప్ప ఆ పునాదికి బలం రాదు. ఈమాట చెప్పడానికి ఏదో ఇంజనీరింగ్ పరిజ్ఞానం అవసరం లేదు. చిన్నపిల్లలయినా చెబుతారు. అలాంటిది ఇక్కడ వెట్‌మిక్స్‌తో పనికానిచ్చేస్తున్నారు. అందులో నానా రకాల సైజుల గల చిప్స్ ఉంటాయి. వాటితో స్ట్రెంక్త్ ఎలా వస్తుంది. ఏ వ్యాపారైనా తమ దుకాణాల ముందు జరుగుతున్న పనులపై గట్టిగా నిలదీసి.,బురదలో బెడ్ ఎలా వేస్తారని ప్రశ్నిస్తే మాత్రం అక్కడ పక్కాగా పనిచేస్తున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ఇదే రోడ్‌లో ఒక ప్రైవేటు హాస్పిటల్‌కి అద్దెకిచ్చిన యజమానికి భయపడి కాంట్రాక్టర్ అక్కడ మాత్రం కాస్త నాణ్యతను పాటించారట. ఇలా అందరూ అడగలేరు కదా. అడగని వాళ్ళనెత్తికి టోపీలు ఎక్కినట్లే. కాంక్రీట్‌వాల్స్‌కి వాటర్‌క్యూరింగ్ కూడా చేయడంలేదని ఆరోపిస్తున్నారు. దీంతో ఎవరికి వారే వాళ్ళ ఇళ్ళముందు సొంతంగా నీళ్లుకొట్టుకుంటున్నారు.

**సెంట్రింగ్‌లో గోల్‌మాల్ :**

డ్రెయిన్స్ మీద శ్లాబుల కోసం సెంట్రింగ్ పెట్టి కాంక్రీట్ చేయాలి కదా. ఐతే దుకాణాల ముందు ఆయా వ్యాపారులు ఎవరికి వారే సొంతంగా సెంట్రింగ్ పెట్టేసుకోవడం అలవాటైంది. కాంట్రాక్టర్ గుమాస్తాలు దీన్నే అవకాశంగా తీసుకుని ఎవరి సెంట్రింగ్ వాళ్లే పెట్టుకోవాలని హుకుం జారీ చేస్తున్నట్లు ఓ వ్యాపారి వాపోయారు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. దురుద్దేశ్యంతో కాంట్రాక్టర్ గుమాస్తాలు వ్యాపారులను పక్కదారి పట్టిస్తున్నారని, మీ ఇంటిముందు సెంట్రింగ్ పెట్టడానికి పదిరోజులు పడుతుంది, అర్జంట్‌గా కావాలంటే మీరే పెట్టుకోండంటూ పరోక్షంగా వ్యాపారులను దారిమళ్ళిస్తున్నారని అంటున్నారు. ఈవిధంగా సెంట్రింగ్‌ల్లో మాయ చేసి ప్రజలచేతే డబ్బులు పెట్టించి, పెద్దఎత్తున బిల్లులు కాజేయడానికి బహిరంగంగా ప్రణాళిక సాగుతున్నది. అప్రోచెస్‌ల వద్ద కల్వర్టుల విషయంలో కూడా స్టీల్‌ని ప్రజలచేతే పెట్టించి, వీళ్ళ కష్టంతో లబ్ధిపొందుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీటన్నింటిమీద ఆర్అండ్‌బి దృష్టిసారించాలి. అవినీతిని అరికట్టాలి. పైగా ఇదెక్కడో అడవుల్లోని వర్క్ కాదు. నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ అని మరి చ్చపోరాదు.

**సిమెంట్ పాళ్ళు తగ్గిచేస్తున్నారా :**

కాంక్రీట్ పోర్షన్‌కోసం వాడే మెటీరియల్‌లో సిమెంటు పాళ్ళు తగ్గిచేస్తున్నట్లు ఆరోపణలు న్నాయి. ఐజాక్ 4 క్యూబిక్‌మీటర్ల సామర్థ్యం కలిగి ఉంటే 28కట్టల సిమెంట్ వాడాల్సింది పోయి, ఇందులో కక్కుర్తి పడుతున్నారని, ఎవరైనా అధికారి "క్యూబ్స్" పట్టుకుని తనవద్దకు వస్తే ఈ ఆరోపణ నిజమని నిరూపిస్తానని ఓ వ్యాపారి సవాల్ విసిరారు. ఐజాక్ నడుస్తున్నప్పుడు అధికారి స్పాట్‌కి రావాలిని సదరు వ్యాపారి సూచించారు. ఇలా ఒకటి కాదు అడుగడుగునా ఈ డ్రెయిన్ పనుల్లో అవినీతి ఆరోపణలే.

**అక్రమాన్ని సహించేది లేదు : డీఈఈ శ్రీనివాస్**

ఈ విషయాలను ప్రభాతవార్త అశ్వారావుపేట ఆర్అండ్‌బి డీఈఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన ఖండించారు. పనులు జరుగుతున్నప్పుడు తమ మనుషులు ఉంటారని అన్నారు. ఐతే గోదావరి ఇసుక వాడటంలేదనే దానిపై ఆయన స్పందించలేదు. ఐజాక్‌లో సిమెంట్ తక్కువ వాడుతున్నారని చెప్పగా, తాను సడన్‌గా విజిట్‌చేస్తానన్నారు. వాటర్ క్యూరింగ్ సరిగానే ఉన్నదన్నారు. స్టీల్-సెంట్రింగ్‌లు ప్రజల చేతే పెట్టిస్తున్నారనే ఆరోపణపై శ్రీనివాస్ మాట్లాడుతూ., అనడమే గానీ ఏ ఒక్కవ్యక్తి అయినా ముందుకొచ్చి ఫిర్యాదు చేయడంలేదని, ఏ అంశం మీదయినా ప్రజలు తనవద్దకు వచ్చి ఇబ్బందులు చెప్పుకోవచ్చని వివరించారు. కాగా వ్యాపారులు కొందరు ఈ వ్యాఖ్యపై మాట్లాడుతూ సెంట్రింగ్-స్టీల్ వ్యవహారంలో అదికారులు తమవద్దకు వస్తే కొట్టుకొట్టుకూ తిప్పి అవినీతి నిరూపిస్తామని అంటున్నారు. దీనిపై ప్రభాతవార్త రోజూ ప్రత్యేక కథనాలు అందిస్తుంది.



# మా ధాన్యాన్ని కొనే దిక్కేలేదా...?

**(మొదటి పేజీ తరువాయి..)**



పండించగా వాటిని కొనుగోలు చేసే దిక్కులేక రైతాంగం లబోదిబోమంటుంది. అక్టోబర్ నెలాఖరులో చేతికొచ్చిన పంటను ఇప్పటివరకు కాటాలు వేయకపోవడంతో వాతావరణం రోజుకో తీరుగా ఉండటంతో రైతాంగం దినదిన గండంగా కాలం వెళ్ళదీస్తూ ఉన్నారు. మండల పరిధిలోని ఏరుగట్ల, రామచంద్రాపురం గ్రామాల మధ్యలో రాజకీయ నేతల మధ్య విబేధాలు కాస్తా ఆ గ్రామంలో పంట పండించిన రైతాంగం పాలిటి శాపంగా మారింది. రాజకీయ నాయకులు తమ ఆధిపత్యం కోసం ఏరుగట్ల గ్రామంలో సుమారు 100 మంది రైతులు 200 ఎకరాల్లో పండించిన ధాన్యాన్ని ఒకే చోట కుప్పలుగా పోసి, ఎండబట్టి కాటాలకు సిద్ధం చేశారు. ఏరుగట్ల గ్రామంలో గతంలో కొనుగోలు చేసిన ఐకెపి సెంటర్‌ను రద్దు చేయించడం, ఇటీవల మంజూరు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కూడా రద్దు చేయించి, ఎటువంటి వసతులు లేని ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి అనుకూలంగా లేని పక్క గ్రామంలో గల ఐకెపి సెంటర్‌కు ధాన్యాన్ని తోలుతేనే కాటా వేస్తామని ఐకెపి సెంటర్ నిర్వాహకులు, ఐకెపి అధికారులు చెబుతున్నారు. ఇట్టి విషయమై రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్‌ను కలవగా, కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు ధాన్యం కాటాలు వేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశించినా లెక్కచేయని ఐకెపి నిర్వాహకులు, మండల ఐకెపి సిబ్బంది నేటి వరకు ధాన్యం కాటాలు వేయలేదు. ఇప్పటికే ప్రభుత్వం నిర్దేశించిన షరతులకు లోబడి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా అమ్ముకునేందుకు సిద్ధం చేసిన రైతులు నెలల కొద్ది ఇబ్బందులకు గురిచేస్తుండటంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర ఆవేదనకు గురవుతూ ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతాంగం మదనపడుతున్నారు. నెల రోజులుగా కల్లంలో ధాన్యం ఎండటంతో ధాన్యం తూకంలో కూడా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం కంటే రోజు రోజుకు తేమ శాతం తగ్గిపోయి ధాన్యం తూకం కూడా రాదని, ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి సమస్యలు లేకుండా కొనుగోలు చేస్తూ సన్నరకం పంట రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లిస్తున్నారు. కానీ మండల పరిధిలోని ఈ గ్రామ విషయంలో మాత్రం అందుకు భిన్నంగా ఐకెపి కేంద్రాల నిర్వాహకులు, ఐకెపి అధికారులు, మండల స్థాయి అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని జిల్లా అధికారుల ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 200 ఎకరాల్లోని వంద మంది రైతుల సుమారు 16 వేల సంచుల ధాన్యం ఒకే చోట పోసి లారీలకు లోడింగ్‌కు కూడా అనుకూలంగా ఉన్నప్పటికీ కావాలనే కక్ష కట్టి తమను వేధిస్తున్నారని, తమను జిల్లా యంత్రాంగం ఆదుకుని తమ సమస్యకు పరిష్కారం చూపి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## మండలంలో ఇసుక తోలకాలు గ్రీన్ సిగ్నల్

*ఎర్రుపాలెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:*



ఎర్రుపాలెం మండలంలో ఇసుక తోలకాలకు గ్రీన్‌సిగ్నల్ వచ్చిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో జిల్లా కలెక్టర్ సూచనలతో స్వయం సహాయక సంఘాల ద్వారా ఇసుక రీచ్‌ల్లో ఇసుక తోలకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు, చొప్పకట్లపాలెం, రాజులదేవరపాడు రీచ్‌ల ఏర్పాటుకు రెవెన్యూ, మైనింగ్‌శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఇసుక లభ్యతపై అధికారులు పరిశీలన చేస్తున్నారన్నారు. పారదర్శకంగా స్థానిక ఇళ్ల నిర్మాణానికి మాత్రమే ఇసుకను తీసుకెళ్లాలని సూచించారు. పూర్తిస్థాయి విధివిధానాల విడుదల అనంతరం ఒకట్రెండురోజుల్లో ఇసుక రీచ్‌లను ప్రారంభించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఫోక్సో కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

ఫోక్సో కేసులో వ్యక్తి కి ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్ఎసి ఫో క్సో స్పెషల్ కోర్టు) పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. అశ్వాపురం గ్రామానికి చెందిన 12 సంవత్సరంల మైనర్ బాలిక ను తన ఇంటి సమీపంలోని గల సుగ్గల ఉమామహేశ్వరరావు అలియాస్ నాని, తాను పిల్లలతో ఆడుకోవడానికి వెళ్లే క్రమంలో 22 అక్టోబర్ 27న బాధితురాలైన మైనర్ బాలికకు ఉమామహేశ్వరరావు టెలిఫోన్ వీడియో ద్వారా బట్టలిప్పి ప్రైవేటు పార్టు చూపించమని మరియు అసభ్యకరమైన సమాచారం పెట్టగా బాధితురాలు ఏడుస్తూ అట్టి విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పి, గతంలో అనగా ఈ సంఘటనకి వారం క్రితం వాళ్ళింటికి చిన్నపిల్లలతో ఆడుకోవడానికి వెళ్ళినప్పుడు ఉమామహేశ్వరరావు తనని ఎత్తుకొని బెడ్ రూమ్ లోకి తీసుకొని వెళ్లి బట్టలు విప్పమని కోరగా, బాధితురాలు అరిచి విడిపించుకుని వచ్చిందని, సెల్ ఫోన్ లో తీయనందున తప్పుడు మెసేజ్లు దురుద్దేశంతో వీడియోలు పెడుతున్నాడని చెప్పగా, బాదిత కుటుంబం ఫిర్యాదు మేరకు అప్పటి అశ్వాపురం పి. ఎస్.సబ్ ఇన్స్పెక్టర్ ఈ నాగుల్ మీ రఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఉమామహేశ్వరరావు పై ఛార్జిషీట్ దాఖలు చేశాడు. ప్రాసెక్యూషన్ తరపున ఎనిమిది మంది సాక్షులను విచారించారు. సుగ్గల ఉమామహేశ్వరరావు అలియాస్ నానీపై నేరం రుజువు కాగా, న్యాయమూర్తి ఐదు సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రోస్క్యూషన్ తరఫున ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు.కోర్టు లైజాన్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ ఘని, మరియు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి సి.ఏం. ఈశ్వర్ లు సహకరించారు.

## 6 గ్యారెంటీలు, 66 మోసాలు మీద చార్జిషీటు విడుదల



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 66 మోసాలు మీద చార్జిషీటు విడుదల చేసిన జిల్లా అధ్యక్షుడు కె.వి.రంగా కిరణ్ . కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏం నెరవేర్చిందని ఈ సంబరాలు మహిళలకు ఇస్తాను అన్న 2500 బృతి ఏమైంది, పెళ్లి చేసుకున్న మహిళలకు తులం బంగారం ఏమైంది అని, ఆరు గ్యారెంటీలు 420 హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మటం లేదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎస్టీ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగాచార్యులు,మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బైరి నిర్మలా,అశ్వారావు పేట కన్వీనర్ గొట్టెపొల్ల శ్రీనివాస రావు,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్,అశ్వారావు పేట మండల అధ్యక్షులు బండారి చంద్రశేఖర్,భూక్యా వెంకట్,మాలోత్ ప్రశాంత్ లు పాల్గొన్నారు

## తల్లాడలో భారీ వర్షం



*తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

పెంగల్ తుఫాన్ ప్రభావంతో మండల కేంద్రమైన తల్లాడలో మంగళవారం భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురిసిన వర్షంతో కొంత మంది రైతులు అవస్థలు ఎదుర్కొన్నారు. కల్లాల్లో, రోడ్ల మీద ఆరబోసిన వరి ధాన్యంను కాపాడుకునేందుకు రైతులు పరుగులు పెట్టారు. మిర్చి రైతులకు కొంత వరకు ఈ వర్షం మేలు చేసినప్పటికీ పత్తి రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు చర్చించుకుంటున్నారు. అకాల వర్షం కారణంగా నిత్యం ఆడే వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా ప్రాంగణం వర్షపు నీటితో నిండిపోవడంతో అంతరాయం ఏర్పడింది. ఏది ఏమైనప్పటికీ ఈ అకాల వర్షం వల కొంత మంది రైతులకు ఉపశమనం లభించగా, మరి కొంత మంది రైతులకు నష్టం వాటిల్లిందని చెప్పవచ్చు.

## సమతూల్యతను కాపాడుతామని ఆశా వర్కర్ల ప్రతిజ్ఞ



*తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ రత్నమనోహర్ ఆధ్వర్యంలో పర్యావరణ సమతూల్యాన్ని కాపాడుతామని మంగళవారం ఆశా వర్కర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నమనోహర్ మాట్లాడుతూ ప్రస్తుతం ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యం, భూమి కాలుష్యం జరుగుతుందని, దీంతో అనేక తీవ్ర పరిణామాలకు మానవులు, జంతువులు గురవుతున్నారన్నారు. విపరీతంగా ప్లాస్టిక్ పదార్ధాలను వాడటం వలన లేదా వాటిని తగటబెట్టడం వలన శ్వాసకోశ జబ్బులు, క్యాన్సర్ లాంటి జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు భాస్కర్, పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, ఝాన్సీలక్ష్మి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన తహాశీల్దార్



*తల్లాడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారయ్య బంజర్ ప్రాథమిక పాఠశాలను తహాశీల్దార్ ఏ. వనజ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలకు పిల్లలు ఎంత మంది వస్తున్నారు.. మెనూ ప్రకారం.. భోజనం వడ్డిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో మరుగుదొడ్లు, మౌలిక వసతులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని, స్వయంగా పరిశీలించారు.

# నేరాలు-దారుణాలు

## కిడ్నీ బాధితునికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం



*కల్లూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన మొలుగుమాటి సత్యం తన రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటి ఆధ్వర్యంలో మంగళవారం రూ. 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. గత ఏడాది కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వారి నివాస గృహానికి వెళ్ళి కుటుంబాన్ని, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. నెలకు రెండు సార్లు డయాలసిస్ చేయబడుతుందని, మందులకు రూ. 5 వేలు ఖర్చువుతుందని తెలపడంతో తమ వంతుగా ఒక నెలకు మందులకు సరిపడా ఖర్చులకు గాను రూ. 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్‌రాజు, కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి నలగట్ల గురవయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ళూరు సుమన్, కొప్పుల గౌతంబాబు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కల్లూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*




రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామకృష్ణాపురం సమీపంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామానికి చెందిన చిరు కూరగాయల వ్యాపారి జోయినబోయిన నాగభూషణం (45) కూరగాయలు అమ్మి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్ళే క్రమంలో వెనుక నుంచి హైద్రాబాద్ టూ సత్తుపల్లి వైపు వెళుతున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, పిల్లలున్నారు. ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బోనకల్ గ్రామ ఐద్వా మహాస భ

*బోనకల్, ప్రభాతువార్త,,*



బోనకల్ గ్రామంలో మంగళవారం వీరనారి మల్లు స్వరాజ్యం ప్రాంగణమునందు ఐద్వా గ్రామ మహాసభ ఉప్పర నవ్య అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ఐద్వా బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల రజిని హాజరై మాట్లాడుతూ మహిళ సంఘాల పోరాట ఫలితంగా అనేక విజయాలు సాధించామని, రాజ్యాధికారంలో , ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించామని, ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఇందుకు మహిళలు గర్వపడాలని, మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేంత వరకు మహిళ సంఘాలు ముందుకు వచ్చి పోరాడాలని, ఎన్నో విజయాలు సాధించిన మహిళలు కొంతమంది కామాంధుల కబంధ హస్తాలకు చిన్నారులు, బాలికలు అత్యాచారానికి, హత్యకు గురవుతున్నందుకు చాలా విచారించదగిన విషయమని చెప్పారు. అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నది. గ్రామ ఐద్వా కార్యదర్శిగా ఉప్పర నవ్య, అధ్యక్షురాలుగా గద్దె స్వాతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గుద్దేట తిరుపతమ్మ, మంద వాణి,గద్దల ఝాన్సీ, ఉప్పర నాగలక్ష్మి, మంద మరియమ్మ, మంద మహబూబ్, గంగుల సరోజిని పాల్గొన్నారు.




# గిరిజన జీవన విధానంపై శాస్త్రవేత్తల బృందం అధ్యయనం

-ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటన,

పలు అంశాలు పరిశీలన

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక శాతం ఉన్న ఆదివాసి గిరిజనుల జీవన విధానం, వారి ఆచార సంప్రదాయాల పరిశీలనకై మహారాష్ట్ర శాస్త్రవేత్తల బృందం భద్రాచలం ఏజెన్సీకి చేరుకుంది. కొండకోనల్లో నివసిస్తూ, అటవీ ప్రాంతంలో దొరికే అటవీ ఫలాలు, సహజ వనరులతో సేంద్రీయ వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగించడంతోపాటు ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ వివిధ రకాలైన బలవర్ధకమైన ఆదివాసి వంటకాలు, పాత తరం కళాకృతులను తయారుచేసి జీవనోపాధి పొందుతున్న ఆదివాసి గిరిజనుల జీవనస్థితిగతులను తెలుసుకోవడానికి ఈ బృందం పర్యటన సాగిస్తోంది. తొలుత ఐటీసీ బిపిఎల్ లో సాగు చేస్తున్న వెదురు ప్లాంటేషన్ పరిశీలించారు. అనంతరం భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియంను ప్రముఖ శాస్త్రవేత్త డా. శ్రీకాంత్ గుంగా, రాహుల్ కుమార్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ సిద్ధి పెడ్నేకర్, అమృత బెల్స్ సందర్శించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గురించి ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన



చిన్న నల్లబెల్లి గ్రామపంచాయతీ లోని టైలర్ పేట సందర్శించి ఆ గ్రామంలోని ఆదివాసి గిరిజనుల యొక్క జీవనస్థితిగతుల గురించి గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన రైతు మహిళలను వెదురు చెట్ల పెంపకానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవగాహన కల్పించి వారి పంట పొలాల చుట్టూ గట్ల పైన వెదురు మొక్కలు నాటి ఎకరానికి సంవత్సర ఆదాయం లక్ష రూపాయలు వచ్చేలా చేసుకోవచ్చని అంతర్ పంటలుగా కూడా వెదురు మొక్కలు వేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందవచ్చని, త్వరలో గిరిజన రైతు మహిళలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని బృందం సభ్యులు గిరిజన మహిళలకు తెలిపారు. అనంతరం బృందంలోని సీనియర్ సభ్యుడు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు కొత్తగూడెం జిల్లా సందర్శన ప్రాంత అభివృద్ధి మరియు జీవనోపాధుల పరంగా విలువైన అనుభూతి కలిగిందని, ఈ జిల్లా వ్యవసాయం మరియు తోట ల పంటల సాగు కోసం అపారమైన అవకాశాలు కలిగి ఉందని, జిల్లా ప్రజలు వివిధ జీవనోపాదులలో నిమగ్నమై ఉండడం చాలా సంతోషమని, ఈ ప్రాంత ప్రజల జీవన విధానం చాలా వైవిధ్యంగా ఉందని అన్నారు. జిల్లాలో వ్యవసాయ వాతావరణం మరియు జీవవైవిధ్య పరిస్థితిలను అర్థం చేసుకున్నామని, వెదురు పంటలను స్థానిక ప్రజలకు ఉపాధి మార్గంగా పరిచయం చేయడానికి పలు గ్రామాలు సందర్శించామని, ఈ పరిశీలన ద్వారా గిరిజన ప్రజల నుండి అనేక కీలక విషయాలు మా దృష్టికి వచ్చాయని, స్థానిక ప్రజలు వెదురు ప్రాజెక్టు పట్ల ఆసక్తి చూపిస్తున్నారని, వెదురు సాగుతో విజయవంతం సాధించడానికి అవసరమైన సహాయాన్ని సమర్థవంతంగా అందించడం కీలక ఉద్దేశమని, ఈ జిల్లా సందర్శనలో భాగంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆతిథ్యం అభినందనీయమని, సందర్శన సమయంలో సిబ్బంది మరియు స్థానిక కమ్యూనిటీ సభ్యులు అందించిన ఆత్మీయ స్వాగతం ఆనందం కలిగించిందని, వారి సహకారంతో జిల్లా అభివృద్ధి పనుల్లో ముందుకు సాగడానికి ప్రోత్సాహం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంహెచ్ఆర్పి నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఏపీఎం హేమంత్ ని, డిపిఎం రంగారావు, సీసీ నరసింహారావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ పాఠశాలగా గుర్తించినందుకు "థాంక్యూ కలెక్టర్ సార్"

-పాఠశాల ప్రారంభోత్సవంలో ప్లకార్డులు ప్రదర్శించిన విద్యార్థులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



లక్ష్మీనగరం గ్రామంలోని మూతపడిన ప్రాథమిక పాఠశాలను తెరిపించి మండల పరిషత్ పాఠశాలగా మార్చినందుకు ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు "థాంక్యూ కలెక్టర్ సార్" అనే ప్లకార్డులతో పాఠశాల ప్రారంభోత్సవం రోజున ప్రదర్శించారు. దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల నిర్వహణ హస్తవ్యస్తమై పాఠశాల మూతపడింది. దీంతో గ్రామస్తులు, యువకులు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి పాఠశాల పునఃప్రారంభం అయ్యేలా పాఠశాలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా మార్చు చేసేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ తీసుకున్న చర్యలతో పాఠశాల నూతనంగా ప్రారంభమైంది. మంగళవారం పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కలెక్టర్ ఫోటోతో ప్లకార్డులు ప్రదర్శించి థాంక్యూ కలెక్టర్ సార్ అని నినాదాలు చేశారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన న్యాయమూర్తి శివ నాయక్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ప్రతినెలా కొన్ని హాస్టల్స్ ని తనిఖీ చేయు విభాగంలో పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహాన్ని జడ్జి తనిఖీ చేశారు. గతంలో కూడా ఆగస్టు 21 2024న అప్పటి జడ్జి తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో కనీసం భోజనంలో మెనూ, మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు త్రాగునీరు లాంటివి కూడా సదరు హాస్టల్లో ఖచ్చితంగా పాటించాలని న్యాయమూర్తి వార్డెన్ ని, వంట మనుషులని హెచ్చరించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జడ్జి వి. శివ నాయక్ ప్రత్యేక బాలల పాఠశాలను సందర్శించి వారితో కలిసి కేక్ కటింగ్ చేశారు. తదనంతరం పిల్లలకి తినుబండారాలు ఫ్రూట్ జ్యూసులు పంచారు. అంగవైకల్యాన్ని హేళన చేస్తూ ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తెలియజేశారు. వికాసం స్కూలుపిల్లలకి మూడు కుట్టు మిషన్ లని బహుకరిస్తామని, అవి నేర్చుకున్న వారి జీవన ఉపాధికి భవిష్యత్తు లో ఈ పని ఉపయోగ పడతాయని మాటిచ్చారు. ప్రిన్సిపల్ అరుణ కుమారి జడ్జిగారికి కృతజ్ఞతలు తెలిపారు. సతీష్, శారద, రమణ, సంధ్య, తిరుమలరావులు పాల్గొన్నారు.



# హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ విఫలం

-తెలంగాణ ప్రజల చూపు ఎన్‌డీఏ కూటమి వైపు

-సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన

-నేటి వరకు టీడీపీ క్యాడర్ చెక్కుచెదరలేదు

-సభ్యత్వ నమోదులో పినపాకదే అగ్రస్థానం

-పార్టీ బలోపేతానికి టీఎన్‌టీయూసీ కృషి అభినందనీయం

-టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండపల్లి

*సారపాక, ప్రభాతవార్త :*

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన నాటి నుంచి ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వం తీసుకుంటున్నారని, దీంతో తెలంగాణ ప్రజల చూపు ఎన్‌డీఏ కూటమివైపు ఉందని తేటతెల్లమవుతుందని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కొండపల్లి రామచంద్రరావు పేర్కొన్నారు. మంగళవారం సారపాకలోని టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన



ఎన్నికల మేనిఫెస్టోలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, నేటికి రైతు రుణమాఫీ చేయకుండా రైతు బంధు ఇవ్వకుండా సాంకేతిక సమస్య సాకుతో కాలయాపన చేస్తుందని, రైతు బంధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం టీడీపీ గెలుపుకు నాంది అని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో టీఎన్‌టీయూసీ పాత్ర, ప్రణాళిక అభినందనీయమని కొనియాడారు. అనంతరం టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ ... అక్టోబర్ 26 నుంచి సాగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పండుగ వాతావరణంలో కొనసాగుతుందని, పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో నుంచి సభ్యత్వ నమోదు చేసుకోవడం, మహిళలు సైతం ఉత్సాహం చూస్తుంటే టీడీపీ పూర్వవైభవం ఖచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా పినపాక నియోజకవర్గంలోని బూర్గంపహాడ్ మండలంలో ట్రేడ్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ ప్రధాన పాత్ర పోషించి, సభ్యత్వ నమోదులో నియోజకవర్గ ప్రథమ స్థానాన్ని, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో 4వ స్థానాన్ని కైవసం చేసుకుందని అన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ పథకాలే నేటికి అన్ని ప్రభుత్వాలు పాటిస్తున్నాయని అన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడికి ప్రమాద భీమా కింద రూ.5లక్షలు, సాధారణ మరణం సంభవిస్తే పిల్లలకు ఎన్‌టీఆర్ విద్యాజ్యోతి ద్వారా డిగ్రీ/ఇంజనీరింగ్ వరకు ఉచితంగా విద్య అందుస్తుందని వివరించారు. సమాజానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదర్శప్రాయుడని, దానికి నిదర్శనం హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ కంపెనీల ఆహ్వానం లాంటివి అద్దం పడతాయని కొనియాడారు. అనంతరం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి, క్యాడర్‌ను కాపాడుకుంటూ వస్తున్న పోటు రంగారావు సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కొండపల్లి రామచంద్రరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో టీఎన్‌టీయూసీ చైర్మన్ గల్లా నాగభూషణం, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ వట్టం నారాయణ, నాగిరెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, తిరుపతిరావు, పార్లమెంట్ అడహాక్ కమిటీమెంబర్ వాసిరెడ్డి చలపతిరావు, మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీష్, కర్రి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 5 నుంచి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు: పొంగులేటి

### ప్రతి నియోజకవర్గానికి 3,500

*జూలూరుపాడు ప్రభాతవార్త :*

రాష్ట్రంలో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఈనెల ఐదు నుండి ఇందిరమ్మ ఇల్లు పంపిణీకి శ్రీకారం ప్రతి నియోజకవర్గానికి 3500 కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ప్రజా పాలనా ఏడాది కావస్తున్న సందర్భంగా మంగళవారం మండలంలో నీ వివిధ గ్రామాలలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసిరాష్ట్ర మంత్రి శ్రీనివాస రెడ్డి పర్యటించి 3.62 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి చేయంగా పనిచేస్తున్నది అని అన్నారు మాచినేని పేట తండలో 1కోటి రూపాయలు, జూలూరుపాడు లో 10లక్షలు, అనంతారం నుండి నల్లబండబోడు వరకు రూ 2.52 కోట్లతోనిర్మించిన బిటి రోడ్డు ను ప్రారంభించారు. దేశ చరిత్ర లోనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.సంక్రాంతి కి రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకుంటామని, పేద బడుగు బలహీన వర్గాలకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాట తప్పక అమలు చేసి తీరుతామన్నారు.మొదటి విడుతలో 4లక్షల 50 వేల ఇండ్లు, అర్హులైన ప్రతి పేదవారికి ఇస్తామని, ఇది నిరంతరం



కొనసాగుతుందన్నారు.గత వైస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లో 18.57 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కూడా ఇందిరమ్మ రాజ్యంలోనే అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా పెద్ద మనసుతో ప్రజలు దీవించాలని కోరారు. మాయ మాటలు కాకి గోల చేసే నాయకులకు కర్రు కాచి ఒకసారి పెట్టిన బుద్ధి రాలేదని మళ్ళీ వస్తే ఎర్రగా కర్రు కాచి వత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వరి వేస్తే గత బీఆర్ఎస్ పాలకులు ఉరి అన్నారు అదే వరి ముద్దు పంట గా రైతులు ప్రోత్స హిస్తుందన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తూ సన్న ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ ఇస్తున్న రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు 10వేలు కూడా ఇవ్వలేదని, 10 నెలల ఇందిరమ్మ పాలనలోనే 53వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.సంక్షేమం తో పాటు అభివృద్ధి కి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఎన్నికల హామీలను ఒకవైపు నెరవేరుస్తూనే ఎన్నికల్లో హామీ ఇవ్వని వాటిని కూడా అమలుచే స్తున్న మన్నారు. తెలంగాణ



ఏర్పడినప్పుడు ధనికంగా రాష్ట్రాన్ని 10 ఏళ్ల కాలంలో కేసీఆర్ 16వేల కోట్లు మిగులు వున్నా రాష్ట్రాన్ని 7.19లక్షల కోట్లు అప్పులు చేస్తే ప్రతినెల 6500 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లిస్తున్నామన్నారు పర్వత నర్సాపురంలో కల గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా వంటగదిని వడ్డించటానికి సిద్ధంగా ఉన్న అన్నాన్ని పరిశీలించారు తరగతి గదిలో తిరిగి విద్యార్థులతో మాట్లాడారు అధికారులతో మాట్లాడుతూ వంటలు తయారు చేయడంలో శుభ్రత పాటించాలని విద్యార్థులకు పెట్టే భోజనం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు స్థానికంగా ఉండని అధికారులను ఆయన మందలించారు వారానికి ఒకసారి హాస్టల్లో సందర్శించాల్సిందిగా తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్,అర్టిఓ మధు,తహసీల్దార్ స్వాతి బిందు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, లేళ్ళ వెంకట రెడ్డి, మంగీలాల్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం పర్యటన..

### - ముంపు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను వివరించిన కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

జిల్లాలో మంగళవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఈ సీజన్ లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను



బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఏడు ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం



చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు, గోదావరి వరదలు లోతట్టు ప్రాంతాల



ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదల సమయంలో సహాయక చర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు,పడవలు ఇతర పరికరాల



గురించి తెలిపారు. పలుమార్లు గోదావరి పెరిగినప్పుడు భద్రాచలం పట్టణ వాసులకు చేపట్టిన తక్షణ చర్యలు, వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు. వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో ప్రవీణ్ , శ్రీనివాస చారి ఐశ్వర్య రవి పాల్ అధికలాం, సాయిబాబా, ప్రదీప్ కుమార్, వరుణ్, మోతిలాల్, శ్రీనివాస్ ఉన్నారు.

# సీలింగ్ ఫ్యాన్లు వితరణ..

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో మంగళవారం పాల్వంచలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుల కోసం చుట్టుపక్కన పల్లెల నుండి వచ్చిన విద్యార్థుల సౌకర్యం కోసం, విద్యార్థులు భోజన సమయంలో డైనింగ్ హాలులో గాలి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. డైనింగ్ హాలుకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను లయన్ మాడిశెట్టి రాజ మనోహర్- శ్రీదేవి దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్ సెక్రటరీ లయన్ మాడిశెట్టి రాజమనోహర్ 4 ఫ్యాన్లను వితరణగా పాఠశాల హెడ్మాస్టర్ భద్రు గారికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు



పో ట్రూ సతీష్, జిల్లా కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ పాకాల పాటి రోశయ్య చౌదరి మరో పాస్ట్ ప్రెసిడెంట్ చేపూరి బ్రహ్మచారి ప్రధానోపాధ్యా యులు బద్రునాయక్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

*అల్లపల్లి డిసెంబర్ 03 ప్రభాతవార్త*





మండల కేంద్రంలో టీ ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల నూతన కమిటీ మంగళవారం ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులుగా ఎ రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా బి సురేష్ ఉపాధ్యక్షులుగా కే కృష్ణ జీ వసంత కోశాధికారిగా బి నాగేశ్వరరావు కార్యదర్శులుగా జి చంద్రరావు ఎస్.కె నసీన్ జి వీరన్న ఆడిటర్ గా వేణుగోపాల్ ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ గా టి నాగు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ లో ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ సంఘం తరఫున కృషి చేస్తానని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అందరికీ నాణ్యమైన విద్య అందించే విధంగా కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తులు

*అల్లపల్లి డిసెంబర్ 0 3 ప్రభాతవార్త*

ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామ పంచాయితీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో మరియు పాఠశాలలో సి.ఆర్.టి హిందీ, సి.ఆర్.టి ఫిజిక్స్ కళాశాల యందు పి.సి.ఆర్.టి. ఇంగ్లీష్ పోస్ట్ లు ఖాళీ ఉండడంతో అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్.ఓ తీ.సరోజిని ప్రటకనలో తెలిపారు.. ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకునేవారు బియోడేటా పత్రం..



ఆధార్ కార్డు, ఈ జిల్లాకు సంబంధించిన వారై ఉండాలని బీఏస్సీ, త్డీ, లీ.తి (గినిగి కల్గి ఉండాలి) పూర్తి చేసి ఉండాలి, రిజర్వేషన్ లేదు. వారన్నారు.

# అవినీతి వ్యతిరేక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్..



*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

ఈ నెల 9న అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్స వం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక వారోత్స వాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖకు సంబంధించిన వాల్ పోస్టర్ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. రమేష్,ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులను గిరిజనులతోనే భర్తీ చేయాలి

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*




సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భద్రు నాయక్ అధ్యక్షతన పాల్వంచ ప్రెస్క్లబ్లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ... ఈసారైనా కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని పాల్వంచ గిరిజన లంబాడా సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలని అన్నారు. జిల్లాల్లో ఇతర నామినేటెడ్ పదవులలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు చోటు కల్పించాలని సేవాలాల్ సేన తరఫున డిమాండ్ చేశారు. ఆంగోత్ నగేష్, బానోత్ ప్రతాప్ నాయక్, నూనావత్ రాజా, బానోత్ వీరేందర్ నాయక్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాకొత్వాల ఆధ్వర్యంలో పాలాభిషేకం



పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):
రైతుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ. 500/ బోనస్, ఒకే దఫా 2 లక్షల రూపాయలు రుణమాఫీ రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి కేక్ కట్ చేసారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతుల సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీ, ధాన్యంపై రూ "500/ బోనస్, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చాటుతుందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ శ్రీగిరి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, గంగుల వెంకటేశ్వరరెడ్డి, గంధం నరసింహారావు, పర్సా సురేందర్ రెడ్డి, పాకలపాటి రోశయ్య చౌదరి, రావులపల్లి కొండయ్య, అప్పోజు సత్యనారాయణ, రాంబాబు, జారె బాబు, వీరయ్య, ఎలీనా పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):
పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం విజయవంతంగా ముగిసిన సందర్భంగా రాష్ట్రం మొత్తం ప్రజా పాలన విజయోత్సవాలు చేపట్టడం జరుగుతున్నది. అందులో భాగంగా మంగళవారం పాల్వంచ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు, పారిశుద్ధ్య సిబ్బంది ల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో స్వచ్ఛ ర్యాలీలు నిర్వహించారు. మున్సిపాలిటీలో హెల్త్ క్యాంప్ నిర్వహించి సిబ్బందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు స్వచ్ఛ ర్యాలీలో హెల్త్ క్యాంపుల ను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల బాగోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన 6 గ్యారంటీ లు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కొత్వాల అన్నారు. మెప్మా కార్యకర్తలు మహిళలతో ఆడిన కొత్వాల ఈ సందర్భంగా మెప్మా కార్యకర్తలు మహిళలు ఏర్పాటు చేసిన సంబరాలలో కొత్వాల మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సుజాత, డి.ఈ కే.స్వరూప రాణి, మేనేజర్ లోగాని సత్యనారాయణ, డి ఎం సి రాజేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఫరీద్, ఏఈ రాము, డాక్టర్లు చైతన్య, సత్య ప్రసన్న, బషీర్, నగేష్, కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు, డిష్ నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పాకలపాటి రోశయ్య, కాపా శ్రీను, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో పాటు సమానంగా రాణించాలి...



పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన దివ్యాంగుల వేడుకలలో పాల్గొనిన మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి యొక్క లక్ష్య సాధనకు చదువు ఎంతగానో తోడ్పడుతుందని, సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కూడా సమ్మిళిత విద్య ద్వారా చదువులో బాగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అనేక రకాల ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుందని, ఉచిత విద్య, వైద్యం, పెన్షన్, పనిముట్లు మరియు ఉపకరణాలను ఉచితంగా అందజేస్తూ ఉందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని, సాధారణ పౌరులతో సమానంగా దివ్యాంగులు కూడా ఎదగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగ పిల్లల కొరకు ఏర్పాటు చేసిన ఆటలు, క్విజ్ వంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు కనకదుర్గ, అనిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా శ్రీకాంతాచారి 15వ వర్ధంతి



పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):
తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడు అయినా విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి ని మంగళవారం పాల్వంచ పాత మున్సిపాలిటీ ఆఫీసు నందు విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మొగులో సీతారామచారి కాసర్ల రామారావు సారథ్యంలో జిల్లా అధ్యక్షుడు కాపర్తి కాపర్తి వెంకటాచారి ముఖ్యఅతిథిగా హాజరై కాసోజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీకాంత్ ఆచారి తెలంగాణ ఉద్యమంలో చేసిన త్యాగాలను గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ సాయ కార్యదర్శి మోత్కూరి రవి నాంపల్లి వేణు కట్టుకోచుల సత్యనారాయణ మసన శ్రీనివాస్ రావు బి సాంబయ్య మాలిపెల్లి వెంకటాచారి కత్రోజు భిక్షమాచారి వద్దుపర్తి రాఘవాచారి కే రవి తదితరులు పాల్గొని శ్రీకాంతాచార్ అమర హై శ్రీకాంత్ ఆచారి అమర్హై జై జై తెలంగాణ జై జై తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం వర్ధిల్లాలి జై విశ్వకర్మ జై జై సుగర్మని నినాదాలు చేస్తూ శ్రీక్రతాచారికి నివాళులర్పించడం జరిగింది

## మంత్రిని కలిసిన సీపీఎం నాయకులు

జూలూరుపాడు, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):
రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారి జూలూరుపాడు పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది మండలంలో అనేక ఏళ్లుగా సుమారుగా మూడు తరాలు గిరిజన ఇతరులు భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని కానీ తెలంగాణ గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి గిరిజన తరులకు హక్కుగా ఉన్న అనుభవదారి కాలనీ తీసేసి భూమికి సంబంధంలేని పట్టాదారుల కాలం తీసుకొచ్చి గత ప్రభుత్వం అందించిన ఏడుదపల రైతుబంధు అందక రైతులు నానా ఇబ్బందులు పడ్డారని కావున నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దుచేసి ఏడాది కావస్తున్న దాని మీద ఎటువంటి పురోగతి లేదని కావున రెవెన్యూ శాఖ మాత్యులు తక్షణమే స్పందించి గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల బంగారానికి కేంద్రమైన జూలూరుపాడులో పర్మినెంట్ మార్కెట్ ఏర్పాటు చేయాలని మిగిలి ఉన్న రైతులకు రైతు రుణమాఫీ చేయాలని జూలూరుపాడులో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని మిగిలి ఉన్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి గడిదేశి కనక రత్నం శాఖ కార్యదర్శి బోడ అభిమిత్ర పలమల దానయ్య ఇస్లావత్ బద్రు పెరుమల పవన్ తదితరులు పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏర్పాటు

పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):




పాల్వంచపట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్‌తో పాటు అధ్యక్షుడు ఉప్పెర్ల పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా సోములపెల్లి బాలకృష్ణ, పెడకంటి హరికృష్ణ, నేలపట్ల శ్రీనివాస్, అవదూర్తి ప్రసాద్, జనరల్ సెక్రటరీ కొత్తగట్టు రమేష్, కోశాదికారి చందర్లపాటి మోహన్, సహాయ కార్యదర్శులు సమ్మెట రాజు, చంద్రగిరి మణితేజ, సోములపెల్లి శ్రీనివాస్, కొలిపాక భాస్కర్, సింగారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఉబ్బనపల్లి సాయికిరణ్, అశోక్, నాగేంద్రబాబు, రాంప్రసాద్, గజ్జెల వెంకన్న, ఏలూరి గోపీకృష్ణ, సాయి యశ్వంత్, వెంకటకృష్ణలను ఎన్నుకున్నారు.

## పాఠశాలకు కుర్చీల వితరణ



పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - (ప్రభాతవార్త):
మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో కుర్చీలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో గూడెపు శ్రీనివాస్, మాధవరావు, రాము, జరీనా భాను, కామేశ్వరి, అర్జున్, దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓను కలిసిన మాజీ జెడ్పీటిసి సున్నం నాగమణి

ములకలపల్లి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త):
ములకలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేవతిని మాజీ జెడ్పీటిసి సున్నం నాగమణి మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన



ఎంపిడిఓను కలుసుకున్న మాజీ జెడ్పీటిసి మండల అభివృద్ధి గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, మాజీ ఎంపిటిసి శనగపాటి మోహరానాగమణి, బిఆర్ఎస్ నాయకులు బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, పుష్పాల చంద్రరావు, హనుమంతు, సున్నం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య తో పాటు సేవా దృక్పథం అమూల్యమైనది...

చింతకాని డిసెంబరు 3 ప్రభాతవార్త...

నాణ్యమైన విద్యత్ తో పాటు సేవా దృక్పథం కలిగి ఉండటం చాలా అమూల్యమైన సంకల్పమని చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు కొనియాడారు తూటికుంట్ల శ్రీ చైతన్య విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సహకారంతో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము సందర్భంగా అనేకమంది వికలాంగులకు నిత్యవసర సరుకులతో పాటు దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తూటికుంట్ల పరిసర ప్రాంతంలో శ్రీ చైతన్య విద్యాలయాన్ని స్థాపించి 35 గడించిందన్నారు ఈ 35ఏళ్ల లో విద్యాసంస్థల సర్వీస్ లో అనేకమంది విద్యార్థు లను ఉన్నత స్థాయిలో ఉన్నత ఉద్యోగాలలో ఉద్యోగాలు చేయటం హర్షించదగిన విషయం అన్నారు అంతేకాకుండా నిరుపేదలకు ,నిరుపేద





విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిలియంగా మారిందన్నారు చదువుతోపాటు సామాజిక సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిరుపేద వికలాంగులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేయటం విద్య దానంతో పాటు అన్నదానం చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు సమాజంలో పుట్టగొడుగుల కార్పోరేట్ స్కూల్స్ ఉన్నాయని ఇలాంటి సేవా దృక్పథం కలిగినటువంటి వారు చాలా అరుదుగా ఉంటారని వారు అన్నారు ప్రస్తుతం చదివే విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని కోరుకుంటున్నానని ఆయన ఆకాంక్షించారు అనంతరం వికలాంగులకు నిత్యవసర సరుకులు బట్టలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత షేక్ హుస్సేన్ ఆ విద్యాలయం ప్రిన్సిపాల్ షేక్ సఫియా ఉపాధ్యాయులు ఉపాధ్యానీయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి ..

బోనకల్, ప్రభాతవార్త,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ 2024 పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో రూరావత్ రమాదేవి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024 సీఎం కప్ పై మంగళవారం మండల కమిటీ, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సీఎం కప్2024 కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో డిసెంబర్ 7, 8 తేదీలలో, మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు, డిసెంబర్ 16 నుంచి 21 వరకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో అన్ని రకాల క్రీడలకు సంబంధించిన పోటీలు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రీడా పోటీలు నిష్పక్షపాతంగా నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేస్తారని తెలియజేశారు. ఉత్సాహ వంతులైన క్రీడాకారులు ఇట్టి క్రీడల్లో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ఈ పోటీల్లో పాల్గొన దలచిన వారు సీఎం కప్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే కమిటీ సభ్యులంతా ఇట్టి కార్యక్రమమును ఉత్సాహంగా నిర్వహించి విజయవంతం చేయవలసినదిగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య, బోనకల్ పాఠశాల పి ఈ టి శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లంకా" కు జీవన సాఫల్య పురస్కారం అభినందించిన వైద్యులు సిబ్బంది



మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త

సామాజిక కార్యకర్తగా ఎయిడ్స్ నిర్మూలనపై నిరంతర ప్రచార పోరాటం చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ కు చెందిన లంకా కొండయ్యకు జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. మధిరకు చెందిన పివిఆర్ఎస్ ఫౌండేషన్ సామాజిక సేవలో కీలక భూమిక పోషిస్తున్న పలువురికి పురస్కారాలను ప్రకటించి సన్మానించింది. ఈ నేపథ్యంలో మంగళవారం దెందుకూరు పిహెచ్సి లో నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ను జీవనసా ఫల్యపురస్కా అందుకున్న సందర్భంగా పీహెచ్ సి వైద్య అధికారి వివిధ క్యాడర్ ఆరోగ్య సిబ్బంది కొండ య్య ను దుస్సాలువలు పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డా. పృధ్వి నాయక్ మాట్లాడుతూ కొండయ్య విధి నిర్వహణలో సామాజిక సేవలో ప్రజల్లో గుర్తింపును పొందాయని అన్నారు తన వంతుగా దాతలు ద్వారా సహాయం చేపించటం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ

మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మధిర మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సిబ్బంది అధికారులు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత దయాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్, మెయిన్ రోడ్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకుని మానవ హారం నిర్వహించారు. తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయమని, అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమిషనర్ ఏ.సంపత్ కుమార్, వైస్ చైర్ పర్సన్ యరమల విద్యాలత , కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట రెడ్డి, షేక్ జహంగీర్, బిట్ర ఉద్దండు, మోదుగు బాబు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవం



మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త

మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గత నెల 27వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉంచి అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. ఊరేగింపు అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్ప( శయ్య ) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు మాలధారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, పాసికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

## రన్నింగ్ ట్రైన్ నుండి నదిలో జారిపడిన వ్యక్తి వెంటనే స్పందించి కాపాడిన రైల్వే ట్రాక్ మెన్ సిబ్బంది..

మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త



కృష్ణ ఎక్స్ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న యువకుడు ప్రమాదవశాత్తు బ్రిడ్జి మీద నుండి రైలు ప్రయాణిస్తున్న సమయంలో జారి నదిలో పడిపోయిన సంఘటన మంగళవారం జరిగింది. ఆదిలాబాద్ కు చెందిన రేళ్ళసాని సాయి చరణ్ (21) తన యువకుడు కృష్ణ ఎక్స్ప్రెస్ లో ప్రయాణిస్తూ భోగి డోర్ వద్ద నిలబడ్డాడు. రైలు మధిర స్టేషన్ దాటి వైరానది మీదుగా ప్రయాణిస్తున్న క్రమంలో ఒకసారిగా జారి నదిలో పడిపోయాడు. ఇతను నీటిలో పడి కేకలు వేయడంతో ఆ ప్రాంతంలో రైల్వే లైన్ మరమత్తు పనులు నిర్వహిస్తున్న సిబ్బంది హుటాహుటిన అక్కడికి వెళ్లి అతన్ని రక్షించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించి అతన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతని పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ధాన్యానికి 17 శాతం తేమ ఉండేలా రైతులు చూడాలి

## మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్

మధిర డిసెంబర్ 3 ప్రభాతవార్త



రైతులు ధాన్యమును కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు పొందాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ.శీ.విజయ్ చంద్ర రైతులను కోరారు. మంగళవారం మధిర మార్కెట్ యార్డును సందర్శించి రైతులు పండించి తీసుకువచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ తేమశాతం 17 లోపు ఉండాలని, ఇతర నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని రైతులకు సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ (సన్న రకం)కు క్వి.2320/ సాధారణ రకం (దొడ్డ రకం) క్వి.2300/ లు మద్దతు ధరగా ఇవ్వనున్నదని తెలిపారు. సన్నారకానికి తెలంగాణ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు జిష్ణు, అమృత మధిర,మడుపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

# అస మానతలపై బహుజన మహిళలే కొంగు బిగించాలి..

**సాధికారత , రాజ్యాధికారం లక్ష్యంగా అడుగులు వేయాలి ..**

**మహిళా రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారమే సీట్లు కేటాయించాలి ..**

**పోరాటాలు , ఉద్యమాలు , సదస్సులు తల పెట్టాలి వీర నారీ మణుల ఆశయ సాధన సమితి పిలుపు**

*ఖమ్మం డిసెంబర్ 3, ప్రభాత వార్త:*

భారతదేశ రాజ్యాంగం స్త్రీ పురుష అనే వివక్షత లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించింది. అయినప్పటికీ స్త్రీ పురుషుల మధ్య ఎన్నో అసమానతలు ఇప్పటికీ కొనసాగటం విచారకరం. పురుషుల తోపాటు మహిళలకు సైతం దేశంలో సమాన హక్కులు మన రాజ్యాంగం కల్పించిన ఆచరణలో మాత్రం సమాన హక్కులు కాలరాయ పడుతున్నాయి. మహిళలకు మహిళలు కావటం మొదటి అనర్హత గా ఆ లిఖిత రాజ్యాంగాన్ని , దేశ రాజ్యాంగాన్ని సమాంతరంగా పురుష సామాజిక ఆధిపత్య సమాజం అమలు పరుస్తోంది. నేనే పద్యంలో ఈ నేపథ్యంలో కొంత మంది మహిళలకు తప్ప అత్యధిక శాతం పురుషులకే రాజ్యాధికారం లభిస్తోంది. దేశంలో పార్టీల నాయకత్వం , ఆజ మాయిషి అంతా పురుషుల చేతుల లోనే కేంద్రీకృతమై పోయింది. ఫలితంగా చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం నామ మాత్రం గా మారింది. ఆ నామమాత్రపు ఫలాలు అగ్రవర్ణాలకు చెందిన మహిళల కే దక్కుతున్నాయి. ఇటువంటి క్రమంలో బహు జన మహిళలకు అవకాశాలు అనేవి కష్ట సాధ్యం గా మారాయి. మాయావతి లాంటి దళిత మహిళ ముఖ్యమంత్రి స్థాయికి ఎదగటం వెనుక కాన్సిరాం లాంటి వ్యక్తులు , దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత కు దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ , ప్రస్తుత బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వంటి వ్యక్తులకు స్వయం కృషి , సిపిఎం ప్రజావ్యతిరేక పాలన అందలం ఎక్కడానికి నిచ్చెన మెట్ల వల్లే పని చేశాయి. చాలామంది ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు సైతం అగ్రవర్ణాలకు చెందిన పురుషులు లేదా వారికి సంబంధించిన మహిళలకు అవకాశం లభించే స్థితి. ఉన్నత చదువులు చదువుకున్నా, జ్ఞానాన్ని సము పార్జింర్చుకున్నా.... బహుజన మహిళలు రాజ్యాధికారానికి బహుదూరంగానే ఉండవలసిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రాజ్యాధికారం దక్కని పక్షంలో ఆ జాతులు వర్గాలకు ఏ విధంగా అయితే సాధికారత లభించదో అదేవిధంగా బహుజన మహిళలకు సైతం ఏమాత్రం సాధికారత లభించదు. రాజ్యాధికారం తగ్గని మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంగా మహిళ రిజర్వేషన్లను అమలు చేయాలని గత కొన్ని దశాబ్దాలుగా చెస్సు వచ్చిన ప్రయత్నం ఇటీవల కాలంలో నెరవేరింది. మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్ల మహిళ సాధికారత సాధ్యమా ? అంటే నేతి బీరకాయలో నెయ్యిని అన్వేషించటమే . ప్రస్తుత రూపంలో మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్ల అగ్రవర్ణాల మహిళలకు తప్ప బహుజన మహిళలకు ఈ రిజర్వేషన్లు రాజ్యాధికారాన్ని ప్రసాదించే అవకాశాలు కనిపించడం లేదు. దేశ జనాభాలో అత్యధిక శాతం బహుజనుల సంఖ్య రాగా అత్యల్ప శాతం అగ్రవర్ణాలది. పార్టీలు ,పార్టీల నాయకత్వం , అధికారం అగ్రవర్ణాల చేతులలో , బహుజన చేతులలో జెండాలు ఉన్నంతకాలం అగ్రవర్ణాల దే రాజ్యాధికారం. ఈ విధమైన పరిస్థితులలో బహుజన మహిళలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బహుజన మహిళలు తాము పోషించాల్సిన పాత్ర ,తమ కర్తవ్యాలు ఏమిటో గ్రహిం చాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉంది. తమకు సైతం రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ రాజ్యాధికారం దిశగా ఏ విధంగా ప్రయాణం చేయాలి? ఎలాంటి మార్గం అనుసరించాలి ? ఎలాంటి ప్రణాళిక రచించాలి ? మరేటు వంటి అడుగులు వేయాలి ? అనే దాని గురించి చర్చించడమే కాకుండా అమలుకు ముందడుగులు వేయాల్సిన సమయం , సందర్భం ఇదే. ఈ అంశాలపై బహుజన మహిళలకు అవగాహన, చైతన్యం పెంపొదించడానికి స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట .....“ రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు బహుజన మహిళల కర్తవ్యాలు “ అనే విషయంపై సదస్సు నిర్వహించాలని వీరానారీమణుల ఆశయ సాధన సమితి నిర్ణయించింది. కులమత రాజకీయాలకు అతీతంగా బహుజన మహిళలు ఈనెల ఆరవ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మం నగరంలోని శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం ఆడిటోరియంలో సదస్సు తల పెట్టడం జరిగింది. ఈ సదస్సును విజయ వంతం చేయాల్సిన బాధ్యత బహుజన మహిళలపైనే ఉందని సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , ఉపాధ్యక్షురాళ్ళు భూక్య జ్యోతి , జాన్ బీ, ప్రధాన కార్యదర్శి బి. త్రివేణి , సహాయ కార్యదర్శి లలిత , కార్యదర్శి కలకోటి చందు , అధికార ప్రతినిధి భవాని తెలిపారు.

## పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి...... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, డిసెంబర్ 03, ప్రభాత వార్త:*

పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం స్థానిక టి.ఎన్.జి.ఓస్. ఫంక్షన్ హాల్ లో జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని, చిన్న, పెద్ద కష్టాలైనా ధైర్యంగా ఎదుర్కొనే గుండె ధైర్యం కలిగినవారని, ఏ కష్టం వచ్చినా కలెక్టర్ గా కాకుండా కుటుంబ సభ్యుడిగా నేను మీకు అండగా ఉంటానని, ఎప్పుడైనా తనను కలవచ్చని తెలిపారు. అర్హత మేరకు ప్రతి ప్రభుత్వ పథకం ద్వారా దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్నీ రంగాలలో రాణించాలన్నారు.అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను, సర్టిఫికేట్లు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, దివ్యాంగులు, స్వచ్ఛంద సేవా సంఘం ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ఖమ్మం, డిసెంబర్ 3, ప్రభాత వార్త: తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచార నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధి కి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో మంత్రి భేటీ

*ఖమ్మం డిసెంబర్ 3, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో భేటీ అయిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న పథకాల పై చర్చించారు.

## బంగ్లాదేశ్ హిందువుల రక్షణ కై నేడు సంఘీభావ ర్యాలీ

*ఖమ్మం డిసెంబర్ 3, ప్రభాత వార్త:*

బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై నేడు హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నేత ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

*ఖమ్మం, డిసెంబర్ 3, ప్రభాత వార్త:*

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచార నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధి కి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా ఫ్రూట్స్ ఫెస్టివల్ డే

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 3, ప్రభాత వార్త:*

పిల్లలకు రెగ్యులర్ డైట్‌లో ఫ్రూట్స్ యొక్క ప్రాముఖ్యత, వినియోగం గురించి అవగాహన కల్పించటం అనే లక్ష్యంతో ఖమ్మం నగరంలోని స్థానిక గట్టయ్య సెంటర్‌లో నందు గల న్యూ ఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం పండ్ల దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉత్సాహంగా నిర్వహించారు.పాఠశాల ఇంచార్జ్ మేడం కోటేశ్వరి మాట్లాడుతూ... ప్రకృతి మాత యొక్క అత్యంత అద్భుతమైన ఆహారంలో ఒకటైన పండ్ల యొక్క ఆరోగ్య ప్రయోజనాలను పిల్లలకు బోధించడానికి ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ పండ్ల వేషధారణలతో అలరించగా, ప్రైమరీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఫ్రూట్ కార్వింగ్‌లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ వివిధ కాలాలకు అనుగుణంగా దొరికే పండ్లు, వాటి ప్రయోజనాలు, ఆరోగ్య భద్రత తెలియజేయటానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా జరగడానికి విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావడం విశేషమని అభినందించారు.









# నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

### వైయస్సార్ నగర్ లో సీసీ రోడ్డు పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన

ఖమ్మం కార్పోరేషన్ డిసెంబర్ 3 ప్రభాత వార్త

ఖమ్మం నగర పరిధిలోని ఎనిమిదవ డివిజన్ వైఎస్ఆర్ కాలనీలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మలనాగేశ్వరరావు ఎస్డిఎస్ నిధులు రూ 4 కోట్ల 10 వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సిఎం. కప్ బ్రోచర్, లోగో ను ఆవిష్కరించిచారు. ఖమ్మం నగరంలో విలీనమైన, నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. వైయస్సార్ కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు ఈనాడు కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మంత్రి ఖమ్మం ఆర్టీసి అధికారులను చరవాణిలో ఆదేశించారు. ఎస్.ఆర్. గార్డెన్స్ నుంచి వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ వైపు నుండి మండలానికి వెళ్ళే రోడ్డులో బస్సులు లేక పాఠశాల విద్యార్థినులు, మహిళలకు ఇబ్బంది ఉన్నందున ప్రత్యేకంగా బస్సు వేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,.. నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల కాలనీలు, నగరంలో నూతనంగా విలీనమైన గ్రామాల దగ్గర మౌళిక వసతులు కల్పిస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, దానిని నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు తెచ్చామని అన్నారు. వైయస్సార్ కాలనీలో ప్రజలకు ఉన్న విద్యుత్ కనెక్షన్ల సమస్య పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు సక్రమమైన ఇండ్లకు ఇంటి నెంబర్ వెంటనే కేటాయించాలని మంత్రి సూచించారు. గత 5 సంవత్సరాల కాలంలో అనేక అరాచకాలు జరిగాయని, వీటిని విచారించి న్యాయంగా ఉన్న వారికి తప్పనిసరిగా వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.



# ఫలించనున్న రైతుల కల...

### ప్రారంభానికి సిద్ధమవుతున్న మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి హాజరుకానున్న ఐదుగురు మంత్రులు

### వైయస్సార్ హయాంలో మంజూరై రేవంత్ రెడ్డి హయాంలో ప్రారంభోత్సవం

ఖమ్మం ప్రభాతవార్త

ప్రత్యేక ప్రతినిధిసత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ఇప్పటికీ ప్రారంభోత్సవానికి సిద్ధమయింది. ఈ ఫుడ్ పార్క్ ప్రారంభమైతే ఈ ప్రాంతంలోని వ్యవసాయ ఉత్పత్తుల కు మంచి గిరాకీ వస్తుందని ప్రధానంగా పండ్ల తోటల రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని గత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే ఇక్కడ ఫుడ్ మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు బీజాలు వేశారు. అప్పటి సత్తుపల్లి శాసనసభ్యుడు జలగం వెంకట్రావు అభ్యర్థన మేరకు వైయస్సార్ మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతకాలం దీని నిర్మాణ పనులు మరుగున పడిపోయాయి. కాగా కొంతకాలం తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు తో కొంతమేర ఫుట్పార్క్ నిర్మాణంలో అడుగులు పడినప్పటికీ ఆ తర్వాత మళ్లీ పనులు ఆగిపోయాయి. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ లో ను తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉండడం, దాంతోపాటు అదే ప్రాంతానికి చెందిన పొంగిలేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా ఉండడం, ఇదే జిల్లాకు చెందిన మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఆర్థిక శాఖల మంత్రిగా ఉండడం తో ఫుడ్ పార్క్ పనులు వేగంగా పూర్తి చేసేందుకు పెద్ద ఎత్తున కృషి జరిగింది. ప్రస్తుత సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ కృషితో రేవంత్ రెడ్డి హయాంలో 10 సంవత్సరాలకు పైగా పెండింగ్లో ఉన్న ఈ మెగా ఫుడ్ పార్క్ ప్రారంభం కానుంది .దీంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆనందం వ్యక్తం అవుతోంది. ..... ఈనెల ఐదున ప్రారంభించనున్న ఐదుగురు మంత్రులు... బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కును ఈనెల 5వ తేదీన రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి ఫుడ్ పార్కును ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆయన మంగళవారం అక్కడి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. మొత్తం మీద దశాబ్ద కాలానికి పైగా ఈ పార్కు కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నిపుణుల బృందానికి వరద నష్టం వివరాలను తెలియజేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, డిసెంబర్ 3, ప్రభాత వార్త:

మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు విచ్చేసిన ఇటీవలి వరద నష్ట అంచనా నిపుణుల బృందానికి వరద తీరు, చేపట్టిన చర్యలు, నష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్, నిపుణుల బృందంతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు సంభవించిన భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి అని తెలిపారు. 229 గ్రామాలలో, 42 పట్టణ ప్రాంతాల్లో 53 వేల 430 మంది జనాభా ప్రభావితమయ్యారని, 59 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి 9516 మందిని శిబిరాలకు తరలించడం జరిగిందని తెలిపారు. 6 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 30 లక్షల ఎక్స్గ్రేషియాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. 15 వేల 258 ఇళ్లు దెబ్బతిన్నాయని, ఇంటికి జరిగిన నష్టానికి గాను 16 వేల 500 లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించినట్లు తెలిపారు. పంట, ఆస్తి, జంతు, మత్స్య సంపద, పాఠశాల, ఆసుపత్రి భవనాలు, విద్యుత్, మౌళిక సదుపాయాల, నీటిపారుదల వనరులు, తదితర వాటికి నష్టం జరిగిందని, వివిధ శాఖల పరిధిలో 672.78 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు తెలియజేసారు. సమావేశంలో సిబిఆర్ఐ డైరెక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, 17 సభ్యుల బృందం పిడిఎన్ఏ (పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్) కొరకు వచ్చినట్లు తెలిపారు. నష్టం ఎంత జరిగింది, రికవరీ ఎంత అవసరం, పునర్నిర్మాణం కు ఎంత అవుతుందనే అంచనా చేయడానికి వచ్చామన్నారు. వివిధ జిల్లా అధికారుల నుండి నష్టం వివరాలు సేకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయనున్నామని తెలిపారు. అధికారులు సమగ్రమైన, స్పష్టమైన నివేదిక ఇవ్వాలని, నివేదికలు క్షేత్ర పరిశీలనల ప్రకారం సహాయానికి నివేదిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఉద్యోగులందరూ ఒకే కుటుంబ సభ్యులు

### ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్ ఎండి సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ సిబ్బంది

ఖమ్మం, డిసెంబర్ 3, ప్రభాత వార్త: :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబానికి చెందిన వారిని వారందరి ఐక్యత కోసమే కార్తీక మాస వనభోజన మహోత్సవాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం డిపో ఆవరణంలో డిపో మేనేజర్ దినేష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటుచేసిన వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేసే వారు రాత్రి, పగలు, ఎండ వాన చలి భేదం లేకుండా అహర్నిశలు పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులందరను కార్తీకమాస వనభోజన మహోత్సవాల పేరుతో ఒకచోటకు చేర్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటుచేసి ఒకే దగ్గర కూర్చొని సంతోషంగా మాట్లాడుకుంటూ ఆతిథ్యం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను పెంచేందుకు వనభోజనాల కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించిన సందర్భంగా గెలిచిన వారికి ఆర్ఎం చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా సంస్థలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన వారికి కూడా బహుమతులను అందజేశారు. వనభోజన కార్యక్రమంలో కొమ్ము వినోదరావు "నీ సుఖమే నే కోరుకున్నా.." అని పాడిన పాట ఉద్యోగులను ఎంతో ఉత్సాహపరిచింది. ఆర్టీసీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులతో వనభోజన కార్యక్రమాల ఏర్పాటుకు అవకాశం ఇచ్చిన ఎండి సజ్జనార్ ఆర్టీసీ ఉద్యోగ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్, డిపో మేనేజర్ దినేష్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, పర్సనల్ ఆఫీసర్ జిఎస్ నారాయణ, అసిస్టెంట్ మేనేజర్ రామయ్య, డాక్టర్ సాయి సుష్మ, తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి మేరుగు రవీంద్రనాథ్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఎండి రంజాన్, సుధాకర్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ ఉష, కంట్రోలర్ మాధవరావు, ఆర్టీసీ సిబ్బంది కొమ్ము వినోదరావు, అనిత తదితరులు పాల్గొన్నారు



# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా ప్రాజెక్ట్ కిట్లు పంపిణీ

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 3, ప్రభాత వార్త:

పట్టణంలోని శ్రీ చైతన్య మమిళ్ళగూడెం పాఠశాలలో నాసా ప్రాజెక్ట్ విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై రామారావు పిల్లలను ఉద్దేశించి నాసా ప్రాజెక్టులో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. కోఆర్డినేటర్ కృష్ణారావు మాట్లాడుతూ, నాసా యొక్క ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. ప్రపంచంలో టెక్నాలజీ ఎలా వేగంగా అభివృద్ధి చెందుతుందో విద్యార్థులు దానిని ఎలా అనుసరించి అభివృద్ధి చెందాలో గమనించవలసిన అంశాలను వివరించారు. నాసా కాంటెస్ట్లో పిల్లలు సాధించిన విజయాలను గురించి సాధించవలసిన విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రిన్సిపాల్ నీరజ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ మధుర్, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, డీన్ సైదు బాబు, నాసా ఇన్చార్జి చందన, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు






## పాయంను విమర్శించేహక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదు

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 :*




కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే పాయంను విమర్శించే నైతికహక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబివృద్ధిని చూసి ఓర్వలేకనే విజయోత్సవ సంబరాలమీద అక్కసు వెళ్లబుచ్చుకోవడం నీతిమాలిన పని అని అన్నారు. దద్దమ్మ ప్రభుత్వపాలన బీఆర్ఎస్‌దేనని, జీవోలు, శిలాఫలకాలు, ప్రారంభోత్సవాలకే పరిమితమైందన్నారు. ప్రజలు అన్ని ఎన్నికల్లో బుద్ధిచెప్పినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసమైన పద్ధతి కాదని అన్నారు. ఉనికి కాపాడుకోవడం కోసం నిరాధారమైన ఆరోపణలు చేస్తుంటే కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాయం నాయకత్వంలో కాంగ్రెస్ సత్తా ఏంటో నిరూపిస్తామన్నారు. ఈ సమావేశంలో మణుగూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బి.శివసైదులు, మండల పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పి.సుబ్బారెడ్డి, కూచిపూడి బాబు, కొదుమూరి రాజు, గుడిపుడి కోటేశ్వరరావు, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, త్రిమూర్తులు, యాకూబ్‌అలీ, వెంకట్రావు, మహబూబ్ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్

*అశ్వాపురం, డిసెంబర్ 03, ప్రభాత వార్త.*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల పరిధిలోని గొందిగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శిం చారు. పాఠశాలలోని తరగతి గదులను,డార్మెటరీ, కిషన్ షెడ్ ను, హాస్టల్ ను, బాత్ రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల జ్ఞానాన్ని పరిశీలించేందుకు పాఠాలు చదివించారు. హాస్టల్ లో నివసించకుండా తరగతులకు హాజరయ్యే విద్యార్థుల గురించి అడిగి మంది విద్యార్థులు హాస్టల్ లో నివసించకుండా తరగతులకు హాజరవుతారని ప్రధానోపాధ్యాయుడు చందు వివరించారు. తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫామ్ కేటాయించలేదని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడి, వారు అందిస్తున్న మెనూ, ప్రభుత్వం ఇచ్చే వేతనాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని సూచించారు. అనంతరం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా మండల విద్యాశా ఖాధికారులు, గురుకుల పాఠశాల ల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ డిడి మణెమ్మ, ట్రావెల్ వెల్ఫేర్ ఆఫీసర్ అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖా ధికారి వెంకటేశ్వర చారి, మండల విద్యాశాఖాధికారి వీరస్వామి, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# 6 అబద్ధాలు..420 మోసాలకు 12మాసాలు

**- ప్రజలను నట్టేటముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 :*



రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తిచేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 అబద్ధాలు 420 మోసాలకు 12 మాసాలు పట్టిందని పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం తెలంగాణభవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో మోసపూరిత వాగ్ధానాలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకొని ఓట్లు వేసిన ప్రజలను నట్టేటముంచిందని మండిపడ్డారు. ప్రజల ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకుంటుంటే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి భయంపట్టుకుందన్నారు. ప్రజాప్రభుత్వం విజయోత్సవాలలో అన్నీ అబద్ధాలు, అసత్యప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఏడాదిపాలనలో కాంగ్రెస్ అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. ఫుడ్ పాయిజన్‌లో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ హస్తం ఉందంటే ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేసిందన్నారు. మా ప్రభుత్వ హయాంలో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ సెక్రెటరీగా ఉన్నప్పుడు గురుకులాల విద్యార్థులు అద్భుతాలు సృష్టించేలా తయారుచేయడం జరిగిందన్నారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని అన్నారు. గోదావరిపై చినరావిగూడెం-పర్ణశాల బ్రిడ్జిని నిర్మించేందుకు అవసరమైన నిధులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీసుకురావాలన్నారు. రూ.100కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. అడ్డగోలుగా తుపాకిరాముని మాటలు మాట్లాడితే ఊరుకోమని, కాంగ్రెస్‌పార్టీని బొందపెట్టేవరకు నిద్రపోమన్నారు. ఇచ్చిన అన్నిహామీలు అమలుచేసేవరకు కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, మండల నాయకులు ఏనిక ప్రసాద్, ముద్దంగుల కృష్ణ, బోశెట్టి రవి, ప్రభుదాసు, తాతా రమణ పాల్గొన్నారు.

## ఇచ్చిన అన్నిహామీలు అమలు

**- నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు**

**- ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం**

**- మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ**

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 :*

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలు అమలుచేస్తుందని, సంక్రాంతి తర్వాత రైతులకు రైతుభరోసా అందజేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా రైతురుణమాఫీ చేసి సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నారన్నారు. సంక్రాంతి తర్వాత రైతులకు రైతుభరోసా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని ప్రకటించారని అన్నారు. రైతులను రారాజులను చేయడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ముందుకువెళుతుందన్నారు. యాసంగి పంటకు సైతం వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేందుకు ఇప్పుడే ప్రకటించారన్నారు. మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఈమధ్యనే రూ.17కోట్ల నిధులు మంజూరుచేయడం జరిగిందని అన్నారు. మణుగూరు పట్టణంలో కట్టువాగు పూడిక తీతపనులు పూర్తిచేసినట్లు తద్వారా పట్టణానికి వరదముంపు నుంచి రక్షణ ఉంటుందన్నారు. అకాలవర్షం వలన మణుగూరు పట్టణంలో ముంపుకు గురైన 2500 కుటుంబాలకు ఒకొక్క కుటుంబానికి తక్షణ సహాయం రూ.16వేలు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. వరదలవలన మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. తక్షణమే సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అన్నివర్గాల ప్రజలకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అందించాలనే సంకల్పంతో ఇంటింటి సమగ్ర కుటుంబసర్వే నిర్వహించడం జరిగిందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతానని, అభివృద్ధి కోసం ఖర్చు పెట్టేందుకు ఎన్ని కోట్ల నిధులైనా తీసుకువస్తానని ఆయన తెలిపారు. తొలుత మణుగూరు పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుంచి అంబేద్కర్ సెంటర్‌వరకు ప్రజాపాలన విజయోత్సవర్యాలీని నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలణ సంస్థ(మెప్మా) పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.2కోట్ల నగదుచెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరగౌడ్, తహశీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ ఏఈ సత్యనారాయణ, భాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పెద్దఎత్తున మహిళలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వైకల్యం శరీరానికే ప్రతిభ ప్రతిభకు కాదు

**ఎంఈఓ నాగయ్య.**

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 3.*



వైకల్యం అనేది శరీరానికే గాని ప్రతిభకు కాదని మండల విద్యా అధికారి నాగయ్య అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలం ఇ బయ్యారం గ్రామపంచాయతీలో గల పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో దివ్యాంగులతో క్రీడ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి నాగయ్య హాజరై దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.దివ్యాంగులు ప్రభుత్వం అందించే సదరం సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఉపాధ్యాయులు సదరం సర్టిఫికెట్ పొందే విధానం పై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగులకు నచ్చిన రంగాల్లో ప్రోత్సాహాన్నిస్తూ వారి ప్రతిభ పాటలను వెలికి తీయాలని దీనికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం సహకరించాలని సూచించారు. అద్భుతాలు చేసి వారు దేనిలోనూ తీసుకోమని చెప్పకనే చెప్పారు.అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు శ్యాం నాయక్, అంబికా,దీవెన, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

*అశ్వాపురం, డిసెంబర్ 03, ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200304వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ కు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. అంతేకాక , విద్యార్థుల విజ్ఞప్తి మేరకు మరో మూడు సీలింగ్ ఫ్యాన్లు వారంలోగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కోఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న, పూర్వ విద్యార్థులు రెడ్డి మహేష్, తూము సత్యనారాయణ, ఐతంరాజుల ఉపేందర్, తులసి అశోక్, కమటం భాస్కర్,ఉపాధ్యాయులు వీరయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేరుస్తాం .. ప్రజా పాలన విజయోత్సవంలో ఎమ్మెల్యే కోరం..

## పట్టణంలో భారీ ర్యాలీ..

*ఇల్లందు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య గుర్తు చేశారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని జగదాంబ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్నదని అన్నారు. అందుకే రాష్ట్రమంతట పండుగలా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. అతి త్వరలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నమన్నారు. పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా వ్యాధుల బారి నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్



వాడకాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు త్వరలో ఏరియర్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని అందరికీ తెలిసిన విషయమే అన్నారు. దేశ ప్రజల కోసం దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కుటుంబం త్యాగం చేసిందని గుర్తు చేశారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఒక దిక్సూచి లాంటిదని కొనియాడారు. రానున్న కాలంలో ప్రజలకు మరిన్ని అభివృద్ధి, సంక్షేమ ఫలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలు సహకరించాలి..చైర్మన్ డివి ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య, ఇతర పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి



వెంకటేశ్వరరావు కోరారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని గుర్తు చేశారు. అంతకుముందు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి పిపి కిట్లను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, ఏవో శ్రీనివాసరెడ్డి, విజయోత్సవాల నియోజకవర్గ ఇంచార్జ్ స్వరూప, మున్సిపల్ మాజీ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, జాఫర్, గోచికొండ శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డిని గెలిపించుకుందాం

*గుండాల, ప్రభాతవార్త:*





ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సి రెడ్డిని గెలిపించుకుందామని టీఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిషోర్‌సింగ్ ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం ఇల్లెందులోని ఫించనర్ల భవనంలో టీఎస్‌యూటిఎఫ్ గుండాల మండల శాఖ పదకొండవ మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సి రెడ్డిని మరోసారి గెలిపించుకుని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాడేందుకు ఎన్నికల్లో నర్సి రెడ్డిని గెలిపించుకోవాలని పిలపునిచ్చారు. డిశంబర్ 8వ తేదీన కొత్తగూడెంలో జరిగే జిల్లా విద్యావైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గుండాల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకన్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా పుట్టబంతి బాలస్వామి, ఉపాధ్యక్షుడిగా మెస్సు వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యక్షురాలిగా అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎల్.రూప్‌సింగ్, కోశాధికారి బానోతు రవి, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ బి.బాలాజీ, కార్యదర్శి ఎన్.సురేశ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



సి పి ఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు ఇల్లెందు పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణం, మండలంలోని కొత్తకాలనీ, సుందరయ్య నగర్, 14నంబర్ బస్తీ, వినోభా కాలనీ, 21 ఫిట్ సుభాష్ నగర్ ఏరియాలలో మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ ప్రచారం నిర్వహించారు. ఈ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో నిర్వహించబోయే భవష్యత్ ప్రజా ఉద్యమాలపై చర్చించి కార్యాచరణను రూపొందిండం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల విజయవంతంకు పలు రకాల కమిటీలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నభి, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్‌రావు, సుల్తానా, సంధ్య, కొడెం బోస్, మల్లయ్య, అబ్బాస్, మాదారపు వెంకటేశ్వర్లు, పద్మ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ ఇంటెన్సివ్ చెల్లించాలి





*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఆశా వర్కర్లకు రెండు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే లెప్రసీ సర్వే ఇన్సెంటీవ్‌లను ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొమరారం, రొంపేడు పీహెచ్‌సీ ఎదుట ఆశాల సమస్యలపై ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 18వేల వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను పావులుగా వాడుకుంటూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల పట్ల నిర్లక్ష్య వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని లేని పక్షంలో దశలవారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, కె.మల్లేశ్వరి, లక్ష్మి, చంద్రకళ, విజయ పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి...

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

రెండు రోజుల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సీఎం కప్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్‌లు, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు కలెక్టర్ ‾ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో రాష్ట్రస్థాయిలో వెనుకబడి ఉన్నామని అసహనం వ్యక్తం చేశారు. రానున్న రెండు రోజుల్లో 100 కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.డే అండ్ నైట్ షిఫ్ట్ ల లో డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాలని అధికారులను. అర్హులైన నిరుపేదల నుండి దరఖాస్తులను సేకరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు దరఖాస్తు దారుల యొక్క ఫోటో .దరఖాస్తుదారుడు ప్రస్తుతం నివాసముంటున్న గృహం ఫోటో జతపరచాలన్నారు. డిసెంబర్ 4 వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు. క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులు దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 5న తాసిల్దార్ కార్యాలయం వ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. 6న లబ్ధిదారుల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి నివేదికలు సమర్పించాలన్నారు. 7వ తేదీన లబ్ధిదారుల తుది జాబితాను తాసిల్దార్లు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ 36 క్రీడలలో సీఎం కప్ నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. గ్రామ మండల స్థాయిలో అథ్లెటిక్, ఫుట్బాల్, వాలీబాల్, కోకో మరియు కబడ్డీ క్రీడలు నిర్వహించేందుకుగాను తగిన ప్రణాళికలుసిద్ధం చేయాలన్నారు. పోటీల నిర్వహణపై విస్తృత స్థాయిలో ప్రచారం అవగాహన కల్పించాలని ఆదేశించారు. క్రీడలలో పాల్గొనేందుకు క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణి దివ్యాంగులకు మానసిక ధైర్యాన్ని ఇస్తుంది



*ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులలో మానసిక ధైర్యాన్ని ఇస్తుందని ఏరియా జిఎం కృష్ణయ్య అన్నారు. ఇల్లందు ఏరియాలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ వద్ద గల బ్లాక్ డైమోండ్ స్టేడియంలో దివ్యాంగులకు క్రీడా పోటీలను ఏరియా జియం వీసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్బంగా జియం మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ ప్రోత్సాహన్ని అందించాలని కోరారు. అవయవాలు లేక పోయిన ఆలోచనలో ఎవరికి తీసిపోమని నిరూపించారని, ఈ సంవత్సరం ఖిఅంగవైకల్యాన్ని అధిగమించి అందరితో సాగిపోఖి అనే నినాదంతో సాగిపోవాలన్నారు. సింగరేణి కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దివ్యాంగులకు పోటీలను నిర్వహించి వారిలో మానసిక ధైర్యాన్ని నింపడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్విఆర్డి ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ సిహెచ్ రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి..



*ఇల్లందు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:*

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దిండిగాల రాజేందర్ మాట్లాడారు. 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధనకై కేసీఆర్ సమర శంఖం పూరించారన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ను అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. ఈ క్రమంలో ఉద్యమం నీరు గారి పోకూడదనే ఉద్దేశంతో, కేసీఆర్ అరెస్టును తట్టుకోలేక, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతాచారి అగ్నికి అహుతయాడని ఆవేదన చెందారు. మంటల్లో కాలిపోతూ కూడా జై తెలంగాణ నినాదాలు చేస్తూ మరణించిన శ్రీకాంతాచారినీ తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరన్నారు. తన మరణంతో తెలంగాణ ఉద్యమంలో వేలాది గుండెలను కదిలించి ఉద్యమానికి ఊపిరిపోసిన తెలంగాణ ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం, తెలంగాణ అభివృద్ధికై ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, కిష్టయ్య, భావ్ సింగ్, పరుచూరి వెంకటేశ్వరరావు, అబ్దుల్ నబి, డేరంగుల పోశం, జబ్బార్, ఘాజి, సనా రాజేష్, పాలడుగు రాజేష్ తదితరులు ఉన్నారు.

## నేడు ప్రజా విజయోత్సవ పనుల జాతర

*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

నేడు అశ్వారావుపేట మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా విజయోత్సవ పనుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా ఎన్నికై అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మండలంలో సుమారు రూ.6.80కోట్లతో వేసిన సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్‌లను ప్రారంభించడం, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పలువురు లబ్ధిదారులకు జారె అందజేయనున్నారు.

## ఆశాలకు రూ.18వేల వేతనం ఇవ్వాలి




*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

రాష్ట్రప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వినాయకపురం, గుమ్మడవల్లి పిహెచ్‌సిల ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఆశాలు లెప్రసీ, పల్స్ పోలియో సర్వేలు చేశారని ఆ బిల్లులు ఇప్పటి వరకూ ఇవ్వలేదని వెంటనే బిల్లులు విడుదల చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతి, నాగమణి, తిరుపతమ్మ, రాధ, వాణి, చిలకమ్మ, దుర్గ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం శరీరానికే కాని సంకల్పానికి కాదు:ఎంఇఓ



*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

వైకల్యం శరీరానికే కాని సంకల్పానికి కాదని ఎంఇఓ ప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని కాంప్లెక్స్ హెచ్‌ఎం హరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ క్రమంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఇఓ మాట్లాడుతూ దివ్యాంగులు నేడు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న దివ్యాంగులకు ప్రభుత్వం కూడా ఎన్నో అవకాశాలు కల్పిస్తు ఒదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్‌ల హెచ్‌ఎంలు వెంకయ్య, కిషోర్, రాంరెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఏజీఎంను కలిసిన రజాక్



*రుద్రంపూర్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

స్థానిక రుద్రంపూర్ సివిల్ ఆఫీసులో ఏజీఎం రామకృష్ణను కొత్తగూడెం ఏరియాలో గౌతంపూర్, రుద్రంపూర్ లో ఉన్నటువంటి సివిల్ సమస్యల పైన, సివిల్ ఉద్యోగులకు సంబంధించినటువంటి సమస్యల పైన కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సివిల్ ఫిట్ సెక్రెటరీ శనిగరపు కుమారస్వామి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సివిల్ రుద్రంపూర్ ఉద్యోగులు కరుణాకర్, భాను కమల్ ,లెనిన్ బాబు, దశరధ్, రాజేందర్, మల్లికార్జున్, శ్రీనివాస్ సత్యనారాయణ, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



*దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దమ్మపేట, పట్వారిగూడెం పిహెచ్‌సిల ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించే ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు రూ.18వేల వేతనం ఇస్తామని ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా వారి ఊసేలేదన్నారు. పనికి పారితోషకం పేరుతో గత రెండేళ్ళనుండి లెప్రసీ సర్వేస్‌లు, పల్స్ పోలియో డ్యూటీలు నిర్వహించినప్పటికి నేటికి ఆ డబ్బులు ఆశాలకు ఇవ్వలేదన్నారు. ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునీత, రాధ, సంధ్య, రమణ, శారద, శ్రీలత, పద్మ, వరదరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న జారెకు శుభాకాంక్షలు

*దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*



నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎమ్మెల్యేగా ఏడాది అయిన నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు సేవారత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జారె రాజకీయ రంగ ప్రవేశం అనంతరం బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో ఉంటూ రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ఏ ఎమ్మెల్యే చేయనటువంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం, ప్రతీ ఇంటికి వెళ్ళి నేరుగా ప్రభుత్వ ద్వారా వచ్చే చెక్కులను అందజేయడం, ప్రతీరోజు ప్రజాపాలన ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషిచేయడం చేస్తున్నారని అన్నారు. ప్రజా సేవలో ముందుకు వెళ్తున్న జారెకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కెమిలాయిడ్స్ ఆధ్వర్యంలో కుర్చీలు, బల్లలు వితరణ

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*



కెమిలాయిడ్స్ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు బల్లలు, కుర్చీలు అందజేశారు. రూ.1లక్ష విలువ చేసే 30 బల్లలు, 60 కుర్చీలను విద్యార్థుల తరగతి గదుల నిర్వహణకు గాను కెమిలాయిడ్స్ సంస్థ మంగళవారం పాఠశాలలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ నిరోష, సిబ్బంది, వికెడివి ప్రిన్సిపాల్ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసిన ఐఎన్టియుసి

### - అక్రమ సభ్యత్వం రికవరీని తక్షణం నిలుపుదల చేయాలి

### - ఏఐటీయూసీ నేత వంగా వెంకట్



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్టియుసి సంఘం ఆర్థికదోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే రికవరీకి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం "శేషగిరిభవన్"లో మంగళవారం వారు మాట్లాడుతూ... గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనంనుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలో జమచేయాల్సి ఉంటుందని, ఇందుకు విరుద్ధంగా ఐఎన్టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజేషన్ లేటర్లను యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకంచేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత కార్మికునుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని, ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.యాభై చొప్పున రికవరీ చేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందన్నారు. దీనికి భిన్నంగా అధికారుల సంతకం, సింగరేణి యాజమాన్యం ముద్ర లేకుండానే ముందస్తుగా కార్మికుల సంతకాలతో సమర్పిస్తే రెండు నెలలకు సంబంధించి సభ్యత్వం రికవరీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ఫోర్జరీ సంతకాలు, అధికారి సంతకం, సింగరేణి స్టాంపు లేకుండా రికవరీ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, దీనిపై విచారణ జరిపి నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలనీ, రికవరీ చేసిన సొమ్మును తిరిగి కార్మికుల ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి, కొత్తగూడెం, కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, నాయకులూ కె రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రాములోరి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తుమ్మల



*దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో తుమ్మల నివాసంలో మంగళవారం ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తుమ్మల ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆలయ ఇఓ రమాదేవి, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయండి ఇంటి స్థలం భూమి ఇప్పించండి

## బాధితురాలు సమ్మక్క గోడు

*కారేపల్లి , నవంబర్ 3 ప్రభాతవార్త*

మా స్వాధీనంలో ఉన్న భూమి ఇంటి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్నారని అధికారులు జోక్యం చేసుకొని మా భూమిని మాకు అప్పగించి న్యాయం చేయాలని పోలంపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు మోకాళ్ళ సమ్మక్క తన గోడును వెలిబుచ్చారు పోలంపల్లి గ్రామంలో మంగళవారం తన ఇంటి స్థలం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తన తోటి కోడలు మోకాళ్ళ సుజాత పేరు మీద179/ అ బై టు బై టు సర్వే నెంబర్ యందు 19 గుంటలు భూమి పట్టాదారు పుస్తకం వచ్చిందన్నారు పోలంపల్లి గ్రామంలో తన మామ అయిన మోకాళ్ళ నరసయ్య,



బుచ్చయ్యలకు 1986 సంవత్సరంలో ప్రభుత్వం ఇంటి స్థలాన్ని అందజేసింది తెలిపారు. 2007 సంవత్సరంలో ఇందిరమ్మ ఇల్లు సైతం మంజూరు అయిందని, 2015 సంవత్సరంలో ఆరోగ్య కారణాల రీత్యా భర్త అశోక్ మృతిచెందాడన్నారు. భర్త మృతి చెందిన సంవత్సరానికి మామ నరసయ్య సైతం మృతి చెందాడని ఈ క్రమంలో పోలంపల్లి గ్రామంలోని ఉంటున్న తల్లి గారి ఇంటికి వెళ్ళాను అన్నారు. ఇదే అదునుగా భావించి ఇంటి పక్కన ఉన్న మల్లీశ్వరి అనే మహిళ తన ఇంటి స్థలాన్ని మొత్తం ఆక్రమించుకుం దన్నారు. ఇంటి స్థలానికి సంబంధించిన ప్రభుత్వం అందజేసిన పట్టా, పంచాయతీ రికార్డు, ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రం, పంచాయతీకి చెల్లించిన పన్నులు అన్ని ఆధారాలు ఉన్నాయని అయినా తన స్థలాన్ని ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. అధికారులు స్పందించి గ్రామంలో విచారించి తన ఇంటి స్థలాన్ని తనకు అప్పగించాలని కోరారు. దీనికి సంబంధించి కారేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అక్టోబర్ నెలలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేసి కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.

## వైరాలోఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



*వైరా, డిసెంబర్03,ప్రభాతవార్త:*

స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా పాల్గొనానరు. అంతేగాక దివ్యాంగ బాలబాలికల తల్లిదండ్రులకు అవగాహన సదసునస నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై జైపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. అనంతరం దివ్యాంగ బాలబాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. సమగ్ర శిక్ష అభియాన్, తెలంగాణ ప్రభుత్వం వారు అందించిన వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలంలోని దివ్యాంగ బాలబాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించడం జరిగింది. జిహెచ్ఎస్, వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు, హైస్కూల్ హెచ్ఎం మల్లీశ్వరి, పిఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయలు తాళ్లూరి రవికుమార్, శ్రావణి, ఐఈఆర్పి వల్లంకొండ అజిత, ఫిజియోథెరపిస్ట్ జి.వసంత, ఓఎస్.పద్మావతి, సైదమ్మ, ఎంఆర్సి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

*వైరా, డిసెంబర్03,ప్రభాతవార్త:*



వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమాల్లో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వరనయంలో రాయల నాగేశ్వరరావు తల్లి స్వరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను ఆదుకోవడంలోనే మానసిక సంతృప్తి కలుగుగుతుందని అన్నారు. రాయల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఈ రోజు అన్నదానం నిర్వహించడం ఓ మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు. వై.బుచ్చిరామారావు, రాయల వాఉ, రాయల రోజా, రాయల శ్రీదేవి, ఆశ్రమ నిర్వాహకులు, నర్సింహారావు పాల్గొన్నారు.

....................

## గురుకుల విద్యార్థినికి టిసి ఇవ్వడంపై విచారణ జరుపుతున్న డిటివో కస్తాల



*వైరా, డిసెంబర్03,ప్రభాతవార్త:*

వైరా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థినికి టిసి ఇవ్వడంపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ మంగళవారం విచారణ జరిపారు. ఒక నిరుపేద విద్యార్థినికి పాఠశాల యాజమాన్యం టిసి ఇచ్చి పంపిన కారణంగా ఈ రోజు తల్లిదండ్రుల వెంట కూలి పనులకు పోతుందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో డిప్యూటీ డైరెక్టర్‌ను విచారణకు ఆదేశించారు. విచారణకు విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు కూడా హాజరయ్యారు. టిసి ఇవ్వడానికి గల కారణాలు ఏంటని ప్రశ్నించారు. అందుకు పాఠశాల ప్రిన్సిపాల్ డి.సమత, సంబంధిత సెక్షన్ అధికారి సమాధానమిస్తూ విద్యార్థిని తండ్రి పదేపదే కోరినందున టిసి ఇచ్చినట్లు తెలిపారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు జోక్యం చేసుకొని విద్యార్థినిక మోషన్ సమస్య రాగా పాఠశాల నుండి ప్రతిరోజు ఫోన్ చేశారని, నెలరోజుల పాటు తండ్రికి బిడ్డను బయటకు తీసుకెళ్లి తీసుకురావడమే సరిపోయిందని, రెక్కాడితే డొక్కాడని కుటుంబం బిడ్డను ఇంట్లో ఉంచుకొని పనికి వెళ్లవచ్చని భావించి తీసుకెళ్లి ఉండవచ్చన్నారు. హాస్టల్ విద్యార్థులకు కనీస వైద్య సదుపాయం కల్పించకుండా ఇలా టిసి ఇచ్చిపంపడం వలన విద్యార్థుల జీవితాలు ఆగం కావడం కాదా అని డిప్యూటీ డైరెక్టర్‌కు వివరించారు. అంతేగాక విద్యార్థుల మెస్‌లో నాణ్యతపై వచ్చిన ఫిర్యాదుపై డిడి ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. పాఠశాలలో ప్రతినెలా ఒక టీచర్‌ను డిప్యూటీ వార్డెన్‌గా నియమించి పర్యవేక్షిస్తామని ప్రిన్సిపాల్ సమాధానం ఇచ్చారు. గురుకుల పాఠశాలల్లో విద్యా విషయాలు ఎలా ఉన్నా దార్మెటరీ కిచెన్, లివింగ్ రూమ్‌లు అధ్వానంగా ఉన్నాయనే విషయం జగద్విదితం. గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్, విద్యార్థుల ఆత్మహత్యలు, అంటువ్యాధులు నిత్యకృత్యంగా మారిన నేపదనయంలో జిల్లా కలెక్టర్ వైరా గురుకులంపై వచ్చిన ఫిర్యాదుపై స్పందించారు. పేరెంట్స్ కమిటీ విద్యార్థులు తెలిపిన వివరాలను నివేదిక రూపంలో కలెక్టర్‌కుఅందజేస్తాననిడిప్యూటీ డైరెక్టర్ తెలిపారు.

## వితంతువుల పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

*వైరా, డిసెంబర్03,ప్రభాతవార్త:*

పెండింగ్‌లో ఉన్న వితంతువు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని వైరా మున్సిపాలిటీ కార్యాలయం వదనద ధర్నా చేశారు. మాజీ ఎంపిపి బొంతు సమత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రాకముందు నుంచి పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ అయ్యి ఇంతవరకు రాలేదని భర్తను కోల్పోయి కుటుంబాలు పోషించుకోలేక మహిళల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్సరాల నుంచి భర్తలు చనిపోయిన వితంతువు మహిళలు ఆసరా పెన్షన్లు మంజూరు కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ ఆఫీసులో ఆన్‌లైన్ రికార్నడ చేసిన ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ జాబితాలో పేర్లు మిస్ అయి నేటికి ఆసరా పెన్షన్లు రావడం లేదు. వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ఇబ్బందుల్లో ఉన్న వితంతువు మహిళలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చా మణి, తోట కృష్ణవేణి, కాంసాని మల్లికాంబ, బత్తుల ప్రమీల, పాల్గొన్నారు.





**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## సంత దేవాలయానికి బీరువా వితర ణ



*కారేపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త*

వెంకటేశ్వర స్వామి దేవస్థానం కారేపల్లి సంత నందు దేవాలయం స్వామి వారి సామాన్లు భద్రపరచుకొనుటకు చిరునోముల రామారావుహైమావతి దంపతులు 15వేల రూపాయల విలువ గల బీరువాను వితరణగా సోమవారం అందజేశారు సంత ఆలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో దంపతులను సత్కరించారు కారేపల్లి .ఈ కార్యక్రమంలో అర్చకులు ఈశ్వర్ శాస్త్రి కార్యనిర్వాణ అధికారి నల్ల మోతుల శేషయ్య జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ రాందాస్ భక్తులు పిల్లి వెంకటేశ్వర్లు చింత సుజాత తదితరులు పాల్గొన్నారు .

## పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి నిధుల కోసం పొంగులేటికి వినతి



*కారేపల్లి: నవంబర్ 3 ప్రభాతవార్త*

కారేపల్లి మండల కేంద్రం లోని కోరుకున్న భక్తులకు వరాలు ఇచ్చే పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధి కి ,దూప దీప నైవేద్యానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తాను కూడా ఆలయ ప్రతిష్టకు వచ్చానని, దేవాలయం అభివృద్ధి కి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేస్తానని హామీ ఇచ్చారు . ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, ముదిరాజ్ కుల పెద్దమనిషి తురక రాంబాబు,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు, తొగర శ్రీను పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

*కారేపల్లి, డిసెంబర్ 3 : ప్రభాతవార్త*

ఆశా కార్యకర్తలను సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మండల వైద్యాధికారి సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు కే నరేంద్ర మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు 18వేల వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనేక సమస్యల పరిష్కారం కోసం సుమారు 15 రోజులగా గతంలో సమ్మె చేస్తే అప్పటి వైద్యశాఖ అధికారి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం మారిన ఆశ కార్యకర్తల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించి ఆశా కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మరెన్నో సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

*.వేంసూర్.డిసెంబర్ 3 ప్రభాతవార్త.*



వేంసూరు మండలం లో ని భీరాపల్లి గ్రామం లో మంగళవారం రోజు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా భీరాపల్లి గ్రామం లో 12.50 లక్షలు తో సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో మీ గ్రామ అభివృద్ధి కీ ఎంతో సహకారం అందించాము అని, త్వరలో రానున్న స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలి అని గ్రామస్తులకు తెలియజేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో 5 గ్యారంటీ పథకాలు అమలు చేసాము అని ప్రతి పక్షానికి చెంప చెల్లు మనేలా దేశ చరిత్ర లోనే 2 లక్షలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.మహిళ మణులకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు మరియు 500 రూపాయలు కే గ్యాస్ బండ అందిస్తున్న అందుకు గ్రామ, పట్టణ మహిళల్లో పండుగ వాతావరణం.రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందించినందుకు రైతు సోదరులు పండుగ చేసుకుంటున్నారు... త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించటం జరుగుతుంది అని తెలిపారు... ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ని అందిస్తున్న ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల గారు, మంత్రివర్యులు పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి.డిసెంబర్ 5 వ తారీకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరగబోయే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్తుపల్లి నియోజకవర్గం లో గ్రామాల్లో, పట్టణాల్లో సంబరాలు మనం అందరం చేసుకోవాలి అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో, పట్టణం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఎమ్మార్వో,ఆర్డబ్ల్యూఎస్ డి ఈ స్పెషల్ ఆఫీసర్ సిడిపిఓ, ఎస్సై, ఏఈఓ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, జెల్ది జగన్ మోహన్ రావు ,అట్లూరి సత్యనారాయణ రెడ్డి,దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భీరాపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భీరాపల్లి ఇందిరమ్మ కమిటీ,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## దివ్యాంగులకు బస్పాసులు పంపిణీ



*సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాత్ వా ర్త*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి స్వర్ణిక దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు లాఆర్థిక సహకారంతో దివ్యాంగులకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మంగళవారం బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల ఆశ్రమం నిర్వాహకులు వల్ల పర్ల రవికుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ చేయుటకు సహకారం అందించిన మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ దృశ్యాలువాతో సత్కరించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయుటకు ముందు కూడా ముందుకు రావాలని ఆమె సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సిబ్బంది శాంసన్ తదితరులు పాల్గొన్నారు

## గురు దక్షిణ చెల్లించుకున్న సహచరులు, శిష్యులు

*తల్లాడ, ప్రభాతవార్త*



గురు శిష్యుల సంబంధాలు రాను రాను కనుమరుగువుతున్న తరుణంలో తన సహచరుడు, శిష్యుడు గురువు మరణంతో కుటుంబానికి బాసటగా నిలిచిన సంఘటన తల్లాడలో జరిగింది. తల్లాడ సూర్య జూనియర్ కళాశాలలో ఒకప్పుడు హిస్టరీ లెక్చరర్‌గా పనిచేసిన యోబు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై మరణించాడు. అతని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో పాటు ఇద్దరు కుమార్తెలు, భార్య ఉండగా ఈ విషయం అప్పటి సూర్య కళాశాల బాధ్యులు లగడపాటి నెహ్రూ, మాధవిలు యోబు మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండటాన్ని గమనించి ఈ విషయాన్ని అప్పటి విద్యార్థులకు, సహచరులకు వెల్లడించగా దీంతో యోబు శిష్యులు, సహచరులు యోబు కుటుంబానికి చేయూతగా నిలవాలని ముందుకు వచ్చి ఇద్దరు కుమార్తెలు, భార్య పేరు మీద సేకరించిన డబ్బును బాండ్ల రూపంలో రూ.1.80 లక్షలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ఎప్పుడో చదువుకున్న విద్యార్థులు గురువు మరణానంతరం ఆ కుటుంబానికి చేయూత నందించడం మంచి సాంప్రదాయం అని ఇలాంటి సంఘటనలు జరగటం అరుదని, ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలని కోరారు. లగడపాటి నెహ్రూ మాట్లాడుతూ తమ కోరిక మేరకు కుటుంబాన్ని ఆదుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్, పంచాయితీ కార్యదర్శి కటికి శ్రీనివాసరావు, మాధవి, సాంబశివరావు, పుల్లారావు, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీ మిట్టపల్లి సందర్శన

*తల్లాడ, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో నోట్లో గుడ్డలు పెట్టి, కత్తితో బెదిరించి రూ. 40 వేలు చోరికి పాల్పడ్డ సంఘటనపై జిల్లా అదనపు ఎస్పీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, వైరా ఏసిపి ఎంఏ రెహమాన్, సీఐ సాగర్, ఎస్సై బి కొండలరావులు పరిశీలించారు. ఇలాంటి సంఘటన తల్లాడలో జరగటం ఇదే తొలిసారి కావడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ బాధితుడి ఇంటితో పాటు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిసింది. దొంగలు చోరీ చేసిందే రూ. 40 వేలే అయిన కత్తితో బెదిరించి నోట్లో గుడ్డలు కుక్కిన సంఘటనపై పోలీస్‌లు సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు తెలిసింది. ఇది స్థానికుల పనే అని ఓ అవగాహనకు వచ్చినట్లు తెలుస్తుంది.

## టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో బాలభారతి విద్యార్థుల విజయకేతనం

*తల్లాడ, ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 1న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో స్థానిక బాలభారతి విద్యాలయం విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారు. బాలుర విభాగంలో అండర్-11 విభాగంలో హతేశ్రీరంగా ప్రథమ బహుమతిని, అండర్-13లో ఈ. హరి తృతీయ బహుమతిని, అండర్-15 విభాగంలో ఈ.హరి తృతీయ బహుమతిని, అండర్-17 విభాగంలో కె.హెతేష్ శ్రీరంగ ద్వితీయ బహుమతిని, అండర్-17 విభాగంలో ఎం. జెఫ్సి బాబు ద్వితీయ బహుమతిని, ఎం.జెనిల్ బాబు తృతీయ బహుమతిని, బాలికల డబుల్సి విభాగంలో డి.ఉజ్వల, షేక్ జవేరియా ద్వితీయ బహమతిని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరు రామారావు, ఏఎ యాచమనేని శశాంక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం సర్వే



*తల్లాడ, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల్లో కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రత్న మనోహర్ ప్రారంభించారు. సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లో స్థానిక ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంల ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి ఎవరికైనా అనుమానాస్పద మచ్చల కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ నీష్మ, డిపిఎంఓ శాస్త్రి, పీహెచ్‌సి సూపర్‌వైజర్స్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, ఝాన్సీలక్ష్మి, భద్రమ్మ, ఎఎన్ఎంలు ఆదిలక్ష్మి, శ్రావణి, ఆశా కార్యకర్త అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.



*వేంసూర్.డిసెంబర్ 3 ప్రభాతవార్త.*

వేంసూరు మండలం లోని అడసర్లపాడు గ్రామం లో మంగళవారం రోజు వేంసూరు మండల నూతన అంబులెన్స్ ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన 108 అంబులెన్స్ ను ప్రారంభం చెస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం లో వైద్య రంగం కు పెద్ద పీఠ వేసిన రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ 10 లక్షలు కు పెంచిన ముఖ్యమంత్రి ,ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నూతన అంబులెన్స్ ప్రారంభం పట్ల ప్రజల్లో సంబరాలు నెలకొన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి,పుచ్చకాయల సోమిరెడ్డి,హమీద్,అజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు క్రషింగ్‌కు చివరి తేది 9

*కల్లూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



కల్లూరులో గల కాకతీయ పంచదార పరిశ్రమలో చెరుకు గానుగ ఆడుటకు చివరి తేది డిసెంబర్ 9వ తేది సోమవారం ఆఖరిగా నిర్ణయించబడిందని, రైతులు ఇంకను ఎవరైనా ముందుగా చెరుకు తోలేందుకు సిద్దంగా ఉన్నట్లైతే త్వరగా తీసుకురావాలని కాకతీయ చక్కెర పరిశ్రమ యాజమాన్యం వైస్ ప్రెసిడెంట్ సీహెచ్. నాగేశ్వరరావు తెలిపారు. అనుమతి పొందిన పత్రాలతో 9వ తేదీలోపు తీసుకుని రావాలని రైతులను కోరారు. రైతులు గమనించి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

# దివ్యాంగులు మనోధైర్యంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## -దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్‌లు, రన్నింగ్ వాకర్స్ పంపిణీ

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

దివ్యాంగులు అధైర్య పడకుండా మనోధైర్యంతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం వద్ద తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వరంలో దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ



వైకల్యాన్ని లెక్క చేయకుండా ఎన్నో గడ్డు పరిస్థితులను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న వారు ఎందరో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాలలో దివ్యాంగులు విజయం సాధించాలని ఆయన చెప్పారు. దివ్యాంగులు అందరూ ఐకమత్యంతో ఉండాలని ఆయన చెప్పారు. ఆగిపోయిన తెలంగాణ దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం పనులు వేగవంతం చేసేందుకు గాను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య మాట్లాడుతూ



దివ్యాంగుల అభివృద్ధి కోసం తమ సంఘం కట్టుబడి పని చేస్తోందని ఆయన చెప్పారు. దాదాపు 300 మంది దివ్యాంగులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసారు. అలాగే, దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, వీల్‌చైర్‌లు, సంకల కర్రలు, చేతికర్రలు, రన్నింగ్ వాకర్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, బిజేపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సంఘం ఉపాధ్యక్షులు బాకీ రామకృష్ణ, గౌరవ సలహాదారులు గడిపూడి భాస్కరరావు, సంఘం ప్రతినిధులు కొరివి వీరన్న, ఆకం లక్ష్మీ, యర్ర రామారావు, పేరాల స్వామి, పిల్లి నాగరాజు, నాగేశ్వరరావు, తిరపతమ్మ, గోపి పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# వరికోత మిషన్‌లో పడి రైతుకు తీవ్రంగా గాయాలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*



మంగాపురంతండా గ్రామంకు చెందిన గుగులోత్ గోపా అనే రైతు మంగళవారం పొలంలో వరికోత మిషన్ ద్వారా వరి కోయిస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్‌లో పడి తీవ్రంగా గాయపడ్డాడు. సదరు రైతు గోపా ధాన్యంను ట్రాక్టర్ ట్రక్కులో పోయిస్తుండగా వరికోత మిషన్‌లో చొక్కా తగిలి ఇరుక్కుపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని రైతులు చెప్పారు. తీవ్రంగా గాయపడిన రైతు గుగులోత్ గోపాను రైతులు హుటాహుటిన వైద్యం నిమిత్తంనేలకొండపల్లి హస్పిటల్‌కు తరలించారు.

# యాసంగి వరి నారుమడులను పరిశీలించిన ఏవో తారా దేవి



*కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి గ్రామంలో యాసంగి వరి నారు మడులను మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి మంగళవారం పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు.చలి ప్రభావం నుంచి నారు ను జాగ్రత్తగా పెంచాలని అన్నారు.సాయంత్రం సమయంలో నీరు ఉంచి ఉదయం పూట నీటిని తీసివేయాలని, జింకు లోప లక్షణాలు కనిపించినట్లయితే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటి కలిపి నారుమడి తడిచే విధంగా పిచికారి చేయాలని కోరారు.నారు పెరుగుదలకు 19.19.19 లు 5 నుంచి 10 గ్రాములు ఒక లీటర్ నీటి కలిపి నారుమడి పై పిచికారి చేయాలని, నారు పీకడానికి వారం రోజుల ముందు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ గుళికలు గ్రాములు 800 గ్రాములు రెండు గుంటలకు చల్లాలని సూచించారు.ఈ క్షేత్ర పర్యటనలో రైతులు అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున, కొర్ర రాములు, భూక్యా సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టర్ ను అందజేసిన అనిచిన్ని నరసింహారావు



*కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన అనిచిన్ని నరసింహారావు తన సతీమణి జ్ఞాపకార్థం కామేపల్లి రైతు వేదికకు రైతులకు త్రాగునీటి సౌకర్యార్థం సుమారు రూ.10 విలువైన వాటర్ ఫిల్టర్ ను మంగళవారం అందజేశారు.వాటర్ ఫిల్టర్ ను అందించినందుకు రైతు నరసింహారావును మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారి బి.శ్రీ కన్య అభినందించారు.ఈ కార్యక్రమంలో రైతులు ములకలపల్లి నాగేశ్వరావు, దీవెల రంగయ్య, ముత్తిబోయిన రామ్మూర్తి, చల్లగుండ్ల రామయ్య, కిలారు భద్రయ్య, కొమ్మినేని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.40వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఎం.విజయ్‌కుమార్ అనే లబ్దిదారుడికి మంగళవారం రూ.40వేలు విలువ చేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రేస్ బ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అందచేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రేస్, యువజన నాయకులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలంలో సీఎం కప్ పోటీలు

*కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ పోటీలను నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవీందర్ మంగళవారం తెలిపారు.స్రీలు, పురుషులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఈనెల7 నుండి 8 వరకు,మండల స్థాయిలో 10 నుండి 12వ,తేదీ వరకు కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నటు తెలిపారు.12 నుండి 28 సంవత్సరాలు వయసు కలిగిన వారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు అన్నారు.పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డ్, పుట్టిన తేదీ ధృవపత్రము తో కూడిన వివరాలను ఎచ్‌టిటిపి // సిఎమ్‌సియూపి 2024. తెలంగాణ.గాంవ్.ఇన్ లో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అయ్యప్పస్వామి ఆలయ నూతన కమిటీలో విలేఖరులకు స్థానం

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో నూతన కమిటీలోకి స్వామి అయ్యప్పస్వామి ట్రస్టు సూచనల మేరకు నూతన కమిటీలో పాత్రికేయులకు అవకాశం దక్కింది. మీడియా కన్వీనర్లుగా అల్లాడ రమేష్ (హెచ్ఎంటీవీ), గోగినపల్లి లింగేశ్వర్ (టీ టీవీ)లను నియమించారు. దీంతో సీనియర్ పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# పత్తి జిన్నింగ్ మిల్లుకు నాలుగు రోజులు పాటు వారాంతపు సెలవులు

## రైతులు మిల్లుకు పత్తిని తరలించవద్దు

*కామేపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ( సి.సి.ఐ ) వారు కారేపల్లి పత్తి మిల్లు లో పత్తి నిల్వలు అధికముగా ఉండి జిన్నింగ్ కానందున ఈనెల 4,6,7,8 తేదీల్లో వారాంతపు సెలవులు ఉన్నందున పత్తి కొనుగోళ్ళు జరపడం లేదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి.సుచిత్ర,గ్రేడ్ త్రీ కార్యదర్శిఈ.నరేష్‌కుమార్ మంగళవారం తెలిపారు.ఈ విషయాన్ని రైతులు గమనించి పత్తిని మిల్లు వద్దకు తరలించరాదని వారు కోరారు.

# మాలల సింహగర్జన విజయవంతం

## - మాలమహానాడు అడహక్ కమిటీ సభ్యురాలు నీలం పార్వతి

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 :* ఈ నెల 1న హైదరాబాద్‌లో జరిగిన మాలల సింహగర్జన కార్యక్రమం విజయవంతమైందనిమణుగూరు మాలమహానాడు అడహక్ కమిటీ సభ్యురాలు నీలం పార్వతి తెలిపారు. మంగళవారం అడహక్ కమిటీ సమావేశం లో మాట్లాడారు. కనీవినిఎరుగని రీతిలో లక్షలాదిమంది మాలలు ఒకే వేదికపైకి చేరుకోవడం అత్యంత శుభపరిణామమన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చూపిన బాటలో పోరాడుతున్న రాష్ట్ర మాలనాయకులకు తాము ఎల్లప్పుడు మద్దతుగా ఉంటామని, అతితక్కువ వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలందరినీ ఏకం చేసి మాలల సత్తా చూపిన ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, నాగరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో దాసరి వెంకట్, వేర్పుల నరేష్, బూర్గుల సతీష్; బూర్గుల సంజీవరావు, పోలమూరి రమేష్, వేమూరి రవి తదితరులు

# రైతు మార్కెట్లో రైతులకే పెద్దపీట

## రైతులు నేరుగా కూరగాయల వ్యాపారం చేసేలా చర్యలు

### అగ్రికల్చర్ మార్కెట్ స్థలంలో షెడ్లు, ప్లాట్ ఫామ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్03, ప్రభాతవార్త**

కూరగాయలను పండించే రైతులే నేరుగా వచ్చి రైతు బజార్లో వ్యాపారం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో భక్త రామదాసు కళాక్షేత్రం పక్కన ఉన్న పాత అగ్రికల్చర్ మార్కెట్ స్థలం నందు మునిసిపల్ సాధారణ నిధులు 41 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టిన షెడ్లు, ప్లాట్ ఫామ్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఖమ్మం



పట్టణానికి చుట్టుప్రక్కల ఉన్న కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్ కు వచ్చి కూరగాయలను అమ్ముకోవడం వల్ల వినియోగదారులకు, రైతులకు లాభం చేకూరుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు నేరుగా వచ్చి మార్కెట్ స్థలం నందు నిర్మిస్తున్న షెడ్లు, ప్లాట్ఫార్మ్లో కూరగాయలు అమ్ముకోవాలని మంత్రి తెలిపారు. నగరంలో ఉన్న ప్రజలకునాణ్యమైన కూర గాయలు అందుతాయని, ఎక్కడా దళారులు రావడానికి వీలు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, కార్పొరేటర్లు,కుమార్తకు మురళి, 44 డివిజన్ స్థానిక కార్పొరేటర్ పాలేపు విజయ వెంకటరమణ మండల నాయకులు దీప్లా నాయక్, మాజీ ఎంపిటిసిలు, రావూరి కరుణ సైదా బాబు ఎర్రగడ్డ హనుమంతరావు, బానోతు భీమా, డాక్టర్ బాబు, పూర్ణ, బండి నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యావిధానంపై అధ్యయనం

### - ఇంగ్లీషుమీడియంపై కౌన్సిలింగ్ నిర్వహించాలి
### - ఫుడ్‌పాయిజనింగ్‌పై ప్రభుత్వం సీరియస్
### - మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలును సందర్శించిన తెలంగాణ ఎడ్యుకేషన్ కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03**



ప్రపంచంలో ఉన్న విద్యావిధానంపై అధ్యయనం చేస్తున్నామని, ఆతర్వాత మన రాష్ట్ర పరిస్థితులకు తగిన విధంగా నూతన విద్యావిధానం రూపొందించుకోవడం జరుగుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలును సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారపదార్థాలను, వండిన వంటలను, కూరగాయలను, బియ్యాన్ని తనిఖీచేశారు. విద్యార్థుల విద్యాభ్యాస సామర్థ్యాలను, ల్యాబ్‌ను పరిశీలించారు. ఇంగ్లీషు మీడియంపై విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరుశాతాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ప్రీప్రైమరీ విద్య నుంచి ఉన్నత విద్యవరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధనకు రాష్ట్రప్రభుత్వం నూతన విద్యాసంస్కరణలు తీసుకురానుందన్నారు. ఇప్పటివరకు వందకు పైగా స్కూళ్ను సందర్శించినట్లు సమగ్ర విద్యావిధానాన్ని చేకూర్చాలని మనరాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాలలో అంతటా పర్యటిస్తున్నామని, అందరితో చర్చిస్తు విద్యావిధానంపై అధ్యయనం చేస్తున్నామన్నారు. ఈమధ్యకాలంలో ప్రభుత్వ పాఠశాలు, హాస్టల్స్ లో జరుగుతున్న ఫుడ్‌పాయిజనింగ్‌పై తెలంగాణ ఎడ్యుకేషన్ కమీషన్, రాష్ట్రప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. ప్రతిపాఠశాలలో, హాస్టల్స్ లో విద్యార్థులకు అందజేసే ఆహారపదార్థాల నాణ్యతపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, మండల విద్యాశాఖ అధికారి స్వర్ణజ్యోతి, హెచ్‌ఎం నాగశ్రీ, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉచిత కంటి అపరేషన్లు

### - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 ః**

సింగరేణి సంస్థ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా మణుగూరు ఏరియా సింగరేణిప్రభావిత, పరిసర గ్రామాల్లోని నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా సింగరేణి ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన కంటివైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా ప్రభావిత, పరిసర 25గ్రామాలలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి కంటిజబ్బు బాదితులను గుర్తించినట్లు తెలిపారు. 29మంది కంటి వ్యాధిగ్రస్తులను ఆపరేషన్‌కు తరలించనున్నట్లు ఈ నెల 5న సికింద్రాబాద్ పుష్పగిరి ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యవిభాగం సౌజన్యంతో ఉచిత ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను వారికి ఉచితరవాణ, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంఓ మేరీకుమారి, సింగరేణి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఫుడ్ పార్కును సందర్శించిన కలెక్టర్

### 5న జరిగే విజయోత్సవ మహాసభకు సన్నాహాలు
### పార్కులో ఎక్కువ స్టాల్స్‌ను ఏర్పాటు చేయండి : కలెక్టర్

**సత్తుపల్లి డిసెంబరు 3 ప్రభాత్‌వార్త**

సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో 200 ఎకరాల్లో నిర్మించిన మెగా ఫుడ్ పార్కులో ఈనెల 5వ తేదీన జరప తలపెట్టిన పెట్టిన ప్రజాపాలన ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభకు డిప్యూటీ సీఎంతో పాటు నలుగురు మంత్రులు వస్తున్న సందర్భంగా బహిరంగ సభ ప్రదేశాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ మంగళవారం సందర్శించార అదేవిధంగా మెగా పార్కులో నిర్మించినటువంటి వివిధ ప్రాసెస్ యూనిట్లను ఆరోజు మంత్రులు సే ప్రారంభోత్సవం ఉన్న దృష్ట్యా పార్కులో ప్రజలకు ఉపయోగపడే విధంగా స్టాల్స్ ను ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈనెల 5న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, పరిశ్రమలు వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రివర్యులు శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు పాల్గొని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను



ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్, మెగా ఫుడ్ పార్క్ ను సందర్శించి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులతో మంగళవారం చర్చించారు. దాదాపు పదివేల మంది రైతులు ప్రజలు ఈ సభలో పాల్గొననున్నట్లు, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, జర్మనీ హాంగర్ టెంట్, క్వాలిటీ సౌండ్ సిస్టమ్, సరిపడ కుర్చీలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఫుడ్ పార్క్ సంబంధించిన అన్ని అంశాలు తెలియపరిచేలా స్టాల్స్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రోటోకాల్ విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఉన్నతాధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులునాయకులు డా. మట్టా దయానంద్ విజయకుమార్, టీజీఐఐసీ సిఈఓ వినోద్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్మరత్ చంద్ర, జోనల్ మేనేజర్ మహేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో యోగేశ్వరరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ హు రాజేశ్వరరావు, నాయకులు చల్లగుల్ల నరసింహారావు గాదె చెన్నారావుఅధికారులు, తదితరులు ఉన్నారు.

## భవిత పిల్లలకు ఆటలపోటీలు

**మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03**




ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని భవిత కేంద్రంలోని పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించారు. మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలంలో మంగళవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రజా విజయోత్సవ పనుల జాతర లో భాగంగా మండలంలో జారే జన జాతరతో మండలంలో సుడిగాలి పర్యటన చేసినారు శాసన సభ్యులుగా సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా మండలానికి వస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు మద్దుకూరులో ప్రారంభం అయిన విజయోత్సవ పనుల జాతరను ఆ పార్టీ నాయకులు దామరచర్ల గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె శివప్రసాద్ యువ నాయకుడు జిగురు మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు అదేవిధంగా చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదికపై పలువురికి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ మరియు. సీఎం ఆర్ చెక్కులను అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .... నా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మండలం చంద్రుగొండ.... ఎమ్మెల్యేగా మొదటి. ప్రచారం



ప్రారంభించింది ఇదే మండలం దానిలో భాగంగానే ఎమ్మెల్యేగా సంవత్సరం కాలం పూర్తి చేసుకొని మీతో పాల్ పంచుకోవడం కూడా ఈ మండలం నుండి ప్రారంభించి నందుకు నాకు ఎంతో సంతో షాన్నిస్తుందన్నారు నా విజయానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు మరియు అన్ని శాఖల అధికారులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్న అన్నారు మండల అభివృద్ధి కోసం ఒక సంవత్సర కాలంలోనే నా నిధుల్లో నుండి మండలానికి ఇప్పటివరకు సీసీ రోడ్లు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ సిఎంఆర్ చెక్కులు ఎల్ఓసి వివిధ వివిధ సంక్షేమ పథకాలలో 11 కోట్ల 20 లక్షల నిధులు ఈ ఒక్క మండలానికి కేటాయించడం జరిగిందన్నారు ఈ ఒక్క రోజే 32 లక్షల రూపాయలు కు పైగా పలువురికి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు మండలానికి వచ్చే సంవత్సరం విద్య విభాగం లో మండలంలో జూనియర్ కాలేజ్ ప్రారంభించబోతున్నట్లు తెలిపారు మండలంలో ఉన్న మార్కెట్ యార్డ్ త్వరలో రూపురేఖలు మారబోవుచున్నట్లు తెలిపారు అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ టాయిలెట్స్ గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు త్వరలోనే నియోజకవర్గంలో 100 అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు ఒక్క సంవత్సరం కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి లో పరుగులు పెట్టి స్తున్న రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో మరింత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ చెక్కులను అందజేయ్న డజరిగిందన్నారు ఈ కార్యక్రమంలోనే తహసిల్దార్ సంధ్యారాణి ఆర్ ఐ అక్బర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ నాయక్. మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి ఉపతల ఏడుకొండలు మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు తుమ్మలపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## లెప్రసీ సర్వే పెండింగ్ నగదు చెల్లించాలి అధికారుల వేధింపులు ఆపాలి



ములకలపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

ఆశా కార్యకర్తలకు చెల్లించాల్సిన లెప్రసీ సర్వే పెండింగ్ నగదును వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బ ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి అనంతరం వైద్యాధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ క్రమంలో వారు మాట్డాఉతూ గతంలో రెండు సార్లు చేసిన లెప్రసీ, పల్స్ పోలియో సర్వేల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. పెండింగ్ డబ్బులు చెల్లించకుండా మరలా లెప్రసీ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలపై అధకారులు ఒత్తిడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. గత పెండింగ్ సర్వేల అమౌంట వచ్చేంతవరకూ ఏ సర్వేలు చేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల కార్యదర్శి కీసరి జయ, మండల అధ్యక్షురాలు నల్ల సుజాత, కొర్రి పద్మ, కుంజా కుమారి, కూరం నాగలక్ష్మి, తాటి దుర్గ, అన్నవరపు శైలజ, మాణిక్యమ్మ, ఇందిర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు నాణ్యంగా చేపట్టాలి



ములకలపల్లి, డిసెంబర 3 ప్రభాతవార్త:

మండలంలో పోతూరు నుండి అన్నారం, చింతలపాడు నుండి ధర్మనగర్ రహదారి నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. మంగళవారం అన్నారం గ్రామస్థులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం లక్షల రూపాయలు మంజూరి చేసి గిరిజన గ్రామాలకు అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న రోడ్డులను నాసిరకంగా నిర్మిస్తున్నారని వాపోయారు. ఈ రోడ్డుకు కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తున్నారని గ్రావెల్ వాడాల్సి ఉండగా కేవలం చెరువు మట్టిని ఈ రోడ్డుకు ఉపయోగిస్తున్నారని వారు ఆరోపించారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు గ్రామస్థులు విన్నవించుకున్నా మా విన్నపాన్ని పట్టించుకోకుండా తిరిగి నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ధర్మానగర్-చింతలపాడు గ్రామాల మధ్య నిర్మిస్తున్న రోడ్డును నాణ్యతాప్రమాణాలు పాటించి నిర్మించాలని గ్రామస్థులు పొడియం రాజారావు, కీసరి నాగేశ్వరావు, వర్స శ్రీనివాసరావు, కీసరి తిరుపతి, పర్సిక దాలరాజు, రమేష్, ఎం నాగరాజు, నవీన్, సురేష్, ఉపేందర్ తదితరులు కోరారు.

## క్యాంపు కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాత వార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం దిగ్విజయంగా పూర్తి సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయోత్స సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కేరింతల మధ్య ఎమ్మెల్యే దంపతులు కేకును కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగిస్తున్నారని మునుముందు కూడా ఏ ప్రభుత్వాన్ని మీరందరూ కూడా ఆశీర్వదించాలని వారు కోరారు గత టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వాన్ని అప్పులు పాలు చేసి నప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటి అన్నిటిని అధిగమించి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నీ దశల వారీగా అమలు చేసి ప్రజలు మెచ్చే విధంగా పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్లు మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు ఈ విజయోత్సవ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసు సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు సుబ్బారెడ్డి పింగళి సామేలు కమల్ భాష ఉడత నేను అప్పారావు కౌన్సిలర్ కంటేనాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



ములకలపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

స్థానిక విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివా యంగుల దినోత్సవాన్ని ఎంఇఓ జి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావల్సిన సదుపాయాలు, వారికి అందించే అన్నిరకాల వసతులు, విద్య, వైద్యం , ఫిజియోథెరపీ సేవల గురించి వివరించారు. అందరితో పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా అని న రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. అదే విధంగా బడికి రాలేక మంచానికే పరిమితం అయిన పిల్లలకు ప్రతీశనివారం హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అందించడం ఎంఇఓ తెలిపారు. ఇదిలా ఉండగా దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ రేవతి, కె రాజశ్రీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

ములకలపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

ఈనెల 4,5 తేదీల్లో పాల్వంచలో జరిగే తెలంగాణ స్టేట్ భవన నిర్మాణ కార్మికుల శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో శిక్షణా తరగతుల కరపత్రాన్ని వర్కర్స్ నాయకులు ముసుగు రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పనిచేస్తున్న కోట్లాదిమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఎఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడంతో 1996లో కార్మికుల సంక్షేమ మండలిబోర్డు ఏర్పాటు జరిగిందన్నారు. సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చుచేసి బహుళ జాతి కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే కార్మికులకు ఈ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఇతర రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు అమలౌతున్న పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా పలుసమస్యలపై జరుగుతున్న భవన నిర్మాణ కార్మికుల శిక్షణా తరగతులకు పలువురు ముఖ్యనాయకులు



హాజరౌతారని కావున వీటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ఎండి నసీరుద్దీన్, మోటర్ రవి, రత్నారెడ్డి, ప్రతాప్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన దివ్యంగా దినోత్సవం

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త: అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని టీవీపీఎస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు మెండు రాజమల్లు, దేవేందర్ లు పాల్గొని దివ్యాంగులకు చట్టంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి పథకం రిజర్వేషన్ ప్రకారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో మాట్లాడి అందేలా కృషి





చేస్తానని హామీ ఇచ్చారు. టీవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ సంఘం 2014 స్థాపించిన నాటి నుంచి 2024 వరకు ఈ పది సంవత్సరాల కాలంలో దివ్యాంగులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించిందని, దివ్యాంగుల జీవితాల మెరుగుదలకై కృషి చేసిందని, ఈ యొక్క కృషిలో తమకు చేదోడు వాదోడుగా నిలిచిన దివ్యాంగులకు, సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం త్వరగా పింఛన్లు పెంచేలా, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చేలా, అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించేలా, 2016 దివ్యాంగ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. అనంతరం కేకు కట్ చేసి అతిథులు దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రగతి మైదానంలో టీవీపీఎస్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ యొక్క కార్యక్రమంలో టివిపిఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, కాటి నాగేశ్వరరావు, ఖాదర్ బాబా, ఎస్.కె కాసిం, శైలజ, చాంద్ పాషా, రమణయ్య, నయీమ్ రమేష్, గోపి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర రమ్మ పాలనలోని గ్రామాల అభివృద్ధి

### రెండు కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రభాత వార్త: మారోమ్ల పల్లెల అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ పాలనలోని అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు సత్తుపల్లి ఏంసూరు మండలాల్లోని రెండు కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్లు అంగన్వాడి బిల్డింగ్ కు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శంకుర్ స్థాపన చేశారు ఏంసూరు మండలం కుంచపర్తి ఆడచర్లపాడు బీరేపల్లి రాయుడుపాలెం లింగపాలెం తదితర గ్రామాల్లో సిసి రోడ్లు సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో అంగన్వాడి భవనానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు భూమి పూజ చేశారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఏడాది కాలం దిగ్గజయంగా పూర్తి అయినా సందర్భంగా మండలంలోని బొగ్గుపాడు మెగా ఫుడ్ పార్కు లో గురువారం జరగనున్న ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభకు జిల్లాలోని ముగ్గురు మంత్రులతోపాటు మరో ఇద్దరు మంత్రులు మొత్తం ఐదుగురు మంత్రులు వస్తున్న సందర్భంగా ఈ బహిరంగ సభకు గ్రామాలను నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు అంగన్వాడీ పిఓ కనకదుర్గ కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు జంగా శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కమల భాష అధికారులు అనధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు

## ఏరియాలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం



రుద్రంపూర్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం 11గంటలకు రుద్రంపూ ర్ ఆర్సిఓఏ క్లబ్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్న టువంటి శాంతి వెల్ఫేర్ డెఫ్అండ్ డంబ్, మెంటల్లీ హాండీక్యాపిడ్ స్కూల్ నుండి, గౌతమి స్పెషల్ స్కూల్ నుండి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు గారు మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కోసం శాంతి వెల్ఫేర్ స్కూల్, గౌతమి స్పెషల్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్), బి.శివ కేశవరావు, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి. శ్రీనివాసరావు, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి క్రిసోలైట్ మరియు గౌతమి స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి గౌతమి మరియు ఉపాధ్యాయులు, 50 మంది దివ్యాంగులు, సేవా కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీ శ్రీమతి అనిత, సేవా సభ్యులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందువులపై జరుగుతున్న దాడులు అమానవీయం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త: గత కొన్నిరోజులుగా బంగ్లాదేశ్ లో మన హిందూసోదరసోదరీ మణులందరిపైన జరుగుతున్న అమానవీయ దాడుల దృష్ట్యా వాటిని ఖండిస్తూ వారికి ఒక హిందువుగా మనం సంఘీభావం తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హిందూసంఘాలన్నీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంలకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఉదయం 10 గంలకు.. హిందూ బంధువులందరూ ..కొత్తగూడెం రైల్వేస్టేషన్ రామాలయం.. వద్ద కలుసుకుని అక్కడినుండి కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి బంగ్లాదేశ్ హిందువులమీద జరుగుతున్న మారణకాండ ఆపవలసిందిగా భారతప్రభుత్వం తగుచర్యలు చేపట్టవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ ఒక మెమొరాండం సమర్పించాలని పెద్దలు నిర్ణయించారు. కావున ప్రతిహిందూసంఘాలు, భజనమండళ్ళు, దేవాలయ సముదాయాలు,కులసంఘాలు ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాము.

## విద్యారంగ సమస్యలపై విద్యాకమిషన్ చైర్మన్‌కు వినతి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్ లపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను విద్యార్థులకు నిజాయితీగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్, బత్తిని రాజశేఖర్‌లు మర్యాదపూర్వకంగా రామవరం లో కలిసి వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున అన్ని తరగతుల విద్యార్థులకు మెస్ చార్జీలను కాస్మోటిక్ పెంచిందని పెంచిన మేస్ కాస్మోటిక్ చార్జీలను నిజాయితీగా విద్యార్థులకు అందించాలని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో కాలేజీ ఎటాచ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ వ్యవస్థని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఈఎస్ఐ పీఎఫ్ కట్టకుండా చాలా అవినీతి చేస్తున్నారని వీటన్నిటిపై పూర్తి విచారణ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు.

## కొత్తగూడెంలో 2కే రన్




కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త: ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యా చంద ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ ఎంజీ రోడ్ వరకు నిర్వహించిన 2ె రన్ లో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, మున్సిపల్ అధికారులు సిబ్బంది, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అధికారులు, సిబ్బందితోపాటు పలు క్రీడా సంఘాల ప్రతినిధులు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు 2ె రన్ లో ముందుగా చేరుకున్న ముగ్గురు బాలికలకు బాలురలకు అలాగే పాల్గొన్న పాఠశాలలకు అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటోలు అందించారు

## ఇందిరమ్మ రాజ్యం అంతిమలక్ష్యం రైతు సంక్షేమమే..

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



కూసుమంచి, డిసెంబర్ 3 (ప్రభాతవార్త) : ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమమే అంతిమ లక్ష్యంఅని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా జీళ్లచెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు రూ2లక్షల రుణమాఫీ చేసిన పేదల ప్రభుత్వం అన్నారు. రైతులకోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తాం అని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా ఏడాది పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మల్లేపల్లిలో రూ. 29.70లక్షలతో, గట్టుసింగారంలో 20లక్షలు, కూసుమంచిగ్రామంలో 53లక్షలు, నర్సింహులగూడెంలో 15 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రహదారుల నిర్మాణానికి శంకుసస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచి మంత్రి క్యాపు కార్యాలయంలో మండలానికి చెందిన 60మంది లబ్ధిదారులకు రూ.17.28 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ పీ శ్రీనివాసరెడ్డి, డీఆర్డీవో సన్యాసయ్య, ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, ఏడీఏ సరిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాచలం కు చేరుకున్న మలిదశ ఉద్యమకారుల పాదయాత్ర

### -ఎమ్మెల్యే వెంకట్రావుకు వినిత పత్రం అందజేత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



సూర్యాపేటలో నవంబర్ 24 న తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి నాయ కత్వంలో ప్రారంభమైన పాదయాత్ర మంగళ వారం మధ్యాహ్నం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ కు చేరుకుంది. బ్రిడ్జి సెంటర్ వద్ద వారికి తెలంగాణ జన సమితి నాయకులు దేవదానం, కరుణాకర్ రెడ్డి, రేపాక రామారావు గుప్తా ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కు చేరుకొని అంబేద్కర్ కు పూలమాలవేసి ఘన నివాళులర్పించి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంబేద్కర్కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు దేవదానం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ మలిదశ ఉద్యమాల్లో తమ ప్రాణాలను సైతం అర్పించారన్నారు. ఉద్యమాల్లో పాల్గొన్న కొంతమంది సర్వం కోల్పోతే మరికొంతమంది జైల్లో పాలై కేసులు పాలై నానా బాధలు పడ్డారని అన్నారు. ఎట్టకేలకు తెలంగాణ సాధించుకున్నప్పటికీ తమకు ఆదరణ లభిస్తుందని ఉద్యమకారులు భావించాలని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని ఎన్నికల హామీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నో హామీలు ఇచ్చిందని పది నెలలు గడిచినా ఉద్యమకారుల హామీల గురించి పట్టించుకోవడం లేదని వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావుకు తమ వినతిపత్రం అందజేశారు. ఉద్యమ కారులను గుర్తించాలని, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, పింఛన్లు అందజేయాలని, ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు మీ సమస్యలు న్యాయమైనవని, వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో మలిదశ ఉద్యమకారులు మహమ్మద్ రహమాన్, అలీ, కొత్తగట్టు యాదయ్య, పాక సోమయ్య, గంధసిరి వెంకన్న, మూడోబోయిన గంగయ్య, సామా శ్రీనివాసరెడ్డి, బాణాల శ్రీనివాసరెడ్డిలతో మరో 25 మంది నాయకులు పాల్గొన్నారు.

## వసుధ సేవలు శ్లాఘనీయం

### -ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా.రామకృష్ణ

భద్రాచలంటౌన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :



భద్రాచలం ఏజెన్సీలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా. ముదిగొండ రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో మంగళవారం ముగ్గురు డయాలసిస్ రోగులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతతో రూ. 10వేల చొప్పున చెక్కులను డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూష ల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అత్యధికంగా నిరుపేద వర్గాలే నివసిస్తున్నాయని, వారికి ఆపద సమయంలో మేమున్నామంటూ వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని అన్నారు. విపత్కర సమయంతో పాటు విద్యా వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మర్చిపోలేమన్నారు. అనంతరం అశ్వాపురం మండలం మల్లెల మడుగు చెందిన దాసరి బాబు, దుమ్ముగూడెంకు చెందిన మిడియం వెంకటేశ్వర్లు, పాల్వంచ దంతల బోరు కిచెందిన పాయం రాములమ్మకు రూ. పదివేల చొప్పున వసుధ ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీ.వీ.సత్యనారాయణ, ఎస్ కే ఏ షరీఫ్ పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల మహాసభ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సోడే విజయకుమార్, సహాధ్యక్షులుగా ఎం రమేష్ చంద్, టి.సునీత కోశాధికారిగా ఎస్ ఆశాలత, మండల కార్యదర్శిగా కొనకంచి శ్రీనివాస్, కె పుష్పలత,బి పూర్ణ, పి ఎస్ వి ప్రసాద్, ఆర్ భాష్య, కే సైదులు , మహిళా కార్యదర్శిగా టీ పూజిత, క్రీడా కన్వీనర్ సుజాత, అకాడమిక్ కన్వీనర్ గా కే యం కరుణ కుమార్, సాంస్కృతిక కన్వీనర్ గా పి.భారతి తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## అమాయకులను హతమారుస్తుంటే పౌరహక్కుల సంఘం నేతలకు కనపడడం లేదా..?

### -దుమ్ముగూడెం మండలంలో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం

### -దగ్ధం చేసిన ఆదివాసీ, దళిత యువకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీలోని అమాయక ఆదివాసీ దళిత బిడ్డలను అతికిరాతకంగా హతమారుస్తుంటే పౌర సంఘం నేతలకు అది కనపడదం లేదా అని ఆదివాసీ ,దళిత సంఘాల యువకులు, నాయకులు మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం నుంచి లక్ష్మీనగరం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మారణ హోమానికి పాల్పడుతున్న మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మృతిచెందితే ఉలిక్కిపడి హడావుడి చేస్తున్న పౌర సంఘం నేతలు అమాయక ఆదివాసీ, దళిత బిడ్డలను హతమారుస్తుంటే కనపడట్లేదా అని ర్యాలీలో నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇటీవల మావోయిస్టులు పోలీసు ఇన్ఫార్మర్ల నెపంతో కొంతమంది ఆదివాసీ, దళిత యువతీ, యువకులను పోలీసు ఇన్ఫార్మర్లు, విప్లవ ద్రోహులు అనే నెపంతో మావోయిస్టులు హతమారుస్తున్నారని, ఈ హత్యలపై పౌర సంఘం నేతలు ఎందుకు మౌనగా ఉంటున్నారని వారు ప్రశ్నించారు. పౌర హక్కులు అనేవి కేవలం మావోయిస్టులకు మాత్రమే వర్తిస్తాయా ..? మావోయిస్టులు చేతిలో అతికిరాతకంగా హత్య వించబడుతున్న ఆదివాసీ, దళిత సమాజానికి వర్తించవాఅంటూ నినాదాలు ప్రశ్నించారు.

## క్రీడాకారిణి కార్తీకను సన్మానించిన బీఆర్టీయూ యూనియన్ మిత్రబృందం

సారపాక, ప్రభాతవార్త :



ఆదివారం మంచిర్యాలలో జరిగిన స్టేట్ లెవెల్ 2024 జూనియర్ జావెలిన్ త్రో కాంపిటీషన్లో సారపాక ఐటీసీ భద్రాచలం పబ్లిక్ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న బిట్ర కార్తీక రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఐటీసీ బీఆర్టీయూ యూనియన్ ప్రెసిడెంట్ సానికొమ్ము శంకర్రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో కలిసి కార్తీకను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భవిష్యత్తులో కార్తీక పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని, మరెన్నో బహుమతులను గెలుచుకుని జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ సీఐటీయూ యూనియన్ అధ్యక్షుడు కేతేపల్లి ప్రవీణ్, సతీష్, పోటు నర్సింహారావు, వెంకటనారాయణ, సురేష్, కోమటిరెడ్డి, రాజశేఖర్రెడ్డి, సత్యనారాయణ, దయాకర్, ఎం.నరేష్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# యువత తలుచుకుంటే సాధించలేనిది లేదు

### -మండల పరిషత్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దేశ అభివృద్ధికి యువత వెన్నుముక లాంటిదని, యువకులు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, అందుకు ఉదాహరణే లక్ష్మీనగరంలోని మూతపడి ఉన్న పాఠశాలను తెరిపించి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు యువత చేసిన ప్రయత్నాలు ఫలించాయని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. మండల కేంద్రం లక్ష్మీనగరంలోని సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల యాజమాన్య ఆలనాపాలన లేక మూత పడి పేద విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమైన తరుణంలో లక్ష్మీనగరం గ్రామ యువత పాఠశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు నడుం బిగించారు. చెయ్యి చెయ్యి కలిపి గ్రామస్తులు, పెద్దలు సహకారంతో సమస్యను మండల అధికారుల దగ్గర నుంచి జిల్లా కలెక్టర్ స్థాయి వరకు తీసుకుని వెళ్లారు. మన గ్రామంలో పేద విద్యార్థులకు విద్య అందించాలని, మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్కు విన్నవించారు. దీంతో జిల్లా కలెక్టర్ స్పందించి పాఠశాలను తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీచేశారు. దీంతో గత కొన్ని రోజుల క్రితం అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టి పాఠశాలకు ఒక ఉపాధ్యాయురాలును నియమించి పాఠశాలను తెరిపించారు. అంతేకాకుండా మండల ప్రాథమిక పాఠశాలలుగా మార్పు చేస్తూ ఆదేశాలను జారీ చేశారు. దీంతో ఆ గ్రామస్తులు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లువిరిసాయి. పాఠశాలను అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. ఇదిలా ఉండగా … భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మంగళవారం లక్ష్మీనగరంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. లక్ష్మీనగరం గ్రామ యువత కృషిని అభినందించారు. అలాగే గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహాయ సహకారాలతో పాఠశాలకు కొత్త హంగులు అమర్చడంలో వారి సహాయ సహకారాలను మెచ్చుకున్నారు. గ్రామ అభివృద్ధికి మండల అభివృద్ధికి యువత నడుం బిగించి ముందుకు రావాలని లక్ష్మీనగరం గ్రామయువతను ఆదర్శంగా తీసుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్, పలువురు ఉపాధ్యాయులు, లంకా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సరియం రాజమ్మ, వీరమాచినేని వినీల్, అన్నెం సత్యనారాయణమూర్తి, పిలకా వెంకటరమణారెడ్డి, మట్టా శివాజీ, డింగి సందీప్రెడ్డి, గుడ్ల రాంబాబు, అక్బర్, వెంకట్, వీరేందర్, వీర్రాజు, నాగేందర్రెడ్డి, నరేంద్ర, వెంకటేష్, శ్రీను, పలువురు యువకులు, ఎండీ మస్తాన్ వాలి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాలకు వరి కోతలు ప్రారంభం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలంలో శ్రీరామనవమి నాడు సీతారాముల కల్యాణం లో వినియోగించే తలంబ్రాలు భక్తులు గోటితో ఒలిచి తయారు చేస్తారన్న విషయం విధితమే. ఇందులో భాగంగా గత 8 ఏళ్లుగా చెల్పూర్ శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీ రామదాసు తిరుపతి తిరుపతమ్మ దంపతులకు ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల ఆశీర్వచనంతో పూర్తి సేంద్రియ పద్ధతిలో వరి ధాన్యం పండించి భద్రాచలంలో పూజలు జరిపించి భక్తులకు పంపించి ఒలిపించడం జరుగుతుంది. ఈ బృహత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పంట కోత దశకు వచ్చిన సందర్భంగా పూజలు నిర్వహించి శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో భక్తులతో కోయించారు. ఈ కార్యక్రమం జరిపించే అదృష్టం తమకు 8 ఏళ్లుగా రావడం సంతోషమని ఆ సీతారాముల చల్లని చూపుతో హైందవ ధర్మం సాంప్రదాయాల పరిరక్షణలో భాగం కావడం మహాభాగ్యమని శ్రీ రామదాసు తిరుపతమ్మ తిరుపతి దంపతులు పేర్కొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

**20 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి**

**నియోజకవర్గ శాసనసభ్యులు పాయం**

**సీ.ఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం.**



బూర్గంపహాడ్ ,డిసెంబర్ 3,ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ ప్రజాపాలన విజయోత్సవ నియోజకవర్గ ఇన్చార్జి అమిత్ రెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా మంగళవారం బూర్గం పహాడ్ మండల పరిధిలోని తాళ్ల గో మ్మూరు సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , ప్రజా పాలన విజయోత్సవాల నియోజకవర్గ కోఆర్డినేటర్ అమిత్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచ కాల్చి ఘన స్వాగతం పలికారు . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో 20వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఇంకా రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా సంక్రాంతి లోపు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి , ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఆర్థిక సాయం అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో డైరీ ద్వారా ప్రతి సెంటర్కు పాలు అదేవిధంగా చూస్తున్నమని అన్నారు అంగన్వాడి కేంద్రానికి పాలు అందిస్తున్నామని తెలిపారు. విజయ డైరీ ద్వారా పాడి పరిశ్రమలను అభివృద్ధిపరిచి రైతులు పూర్తిగా మేలు జరిగే విధంగా చేస్తామని పేర్కొన్నారు .గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. ప్రజా పాలనలో చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త సోషల్ మీడియా వేదికగా గ్రామాల్లో ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ప్రతిపక్ష పార్టీ చేసే ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టాలని పేర్కొన్నారు.గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు పేదలపై భారం పడిందన్నారు. గత పదేండ్ల లో బీ ఆర్ ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీ ఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని పేర్కొన్నారు.లగచర్ల ఘటనలో బీ ఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలని చూసి, బొక్క బోర్లా పడ్డారన్నారు. ఈ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీ ఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సోషల్ మీడియా వేదికగా అవాకులు చవాకులు పేలే వారిని ఉపేక్షించొద్దని మనది చేతల ప్రభుత్వమే అని సమాధానం చెప్పాలని అన్నారు .మరో ఏడాదిలో అద్భుతమైన అభివృద్ధితో దేశం గుర్తించేలా రాష్ట్ర పాలన ఉండబోతుంది పేర్కొన్నారు. వర్గ విభేదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకతాటిపై ప్రతి గ్రామంలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్ జిల్లా లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా కన్వీనర్ భజన్ సతీష్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి టి పి సి సి సభ్యులు చక్రవర్తి మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి , ఐ ఎమ్ టి యు సి నాయకులు పిచ్చిరెడ్డి ,పూలపల్లి సుధాకర్ రెడ్డి ,భజన ప్రసాద్, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, ల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామారావు, కనితి కృష్ణ చల్ల ంకటనారాయణ, సా రెడ్డి అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి ఇంగువ రమేష్ ,పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కోటా నాగిరెడ్డి , సతీష్ , కాటం వెంకట్రామిరెడ్డి , రమేష్ దాసరి సాంబ ,చిప్ప రాజు, మంద నాగరాజు గుణ నాయకులు,మాజీ సర్పంచులు,మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## టీటీడీ సభ్యుడిని కలిసిన వల్లూరిపల్లి వంశీకృష్ణ

బూర్గంపహాడ్, డిసెంబర్ 3,ప్రభాతవార్త:



టీటీడీ సభ్యుడు నన్నపనేని సదాశివరావును ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకోం

**పినపాక బి బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి**

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 3,ప్రభాతవార్త: పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే సీనియర్ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసే అభివృద్ధిని చూడలేకే కొంతమంది బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్ లో కనీస పదవులు లేని అడ్రస్ లేని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేలను మంత్రులను విమర్శించడం సరైన పద్ధతి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన ,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పైన అనవసరమైన మాటలు మాట్లాడితే ఖబర్దార్ చూస్తూ ఊరుకోము అని పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల నాగమణి హెచ్చరించారు. మంగళవారం ఆమె విడుదల చేసిన ఓ ప్రకటన లో మాట్లాడుతూ అంబేద్కర్ వాదుల మనీ చెప్పుకునేవారు మంత్రులను, శాసనసభ్యులను విమర్శించే స్థాయి లేదని తెలుసుకోవాలని హితవు పలికారు.తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల బిఆర్ఎస్ రాక్షస పాలన నియంత పాలన ప్రజలు చూశారని గత బిఆర్ఎస్ పాలనలో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ప్రజా పాలన చూడలేక అనవసరమైన ఆరోపణలు చేస్తే మాత్రం సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రతిభకు అనర్హం కాదేది

**మండల విద్యాశాఖ అధికారి యదు సింహ రాజు**

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 3,ప్రభాతవార్త: ప్రతిభకు అనర్హం కాదేది అనటానికి చక్కటి ఉదాహరణ దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రతిభ చాటేటమనేది మనం చూస్తూనే ఉన్నాం అని మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం బూర్గంపాడు మండలంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన దివ్యాంగుల వేడుకలలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి యొక్క లక్ష్యసాధనకు చదువు ఎంతగానో తోడ్పడుతుందని, సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు గలిగిన పిల్లలు కూడా సమ్మిళిత విద్య ద్వారా చదువులో బాగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అనేక రకాల ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుందని, ఉచిత విద్య, వైద్యం, పెన్షన్, పనిముట్లు , ఉపకరణాలను ఉచితంగా అందజేస్తూ ఉందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని, సాధారణ పౌరులతో సమానంగా దివ్యాంగులు కూడా ఎదగాలని ఆకాంక్ష. అదేవిదంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగ పిల్లల కొరకు ఏర్పాటు చేసిన ఆటలు, క్విజ్ వంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు నరేష్ బిందుమాధవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , దివ్యాంగులు పాల్గొన్నారు.




## విజయవంతమైన పశు వైద్య శిబిరాలు

**పశువుల పోషణ శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన**

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 3,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇర వెండి, మోతే పట్టి నగర్ గ్రామాలలో మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ, పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం మామునూరు సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు లో భాగంగా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలలో పశు పోషణ శాస్త్రి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. నిష్ణాతులైన పశు వైద్య అధికారుల అధ్యాపక బృందం చే రైతులకు పెరటి కోళ్ల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలను యాజమాన్య పద్ధతులను అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 42 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల పరిశీలన 31 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు 95 పశువులకు సాధారణ వైద్యం శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. కోళ్లకు చికిత్సలు అందించారు ఉచితంగా 500 వరకు మందులు అందించారు మేకలకు నీలి నాలుక టీకాలను వేశారు .ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యక్షంగా పశువులకు పరీక్షలు చేసే విధానాన్ని అవగాహన కల్పించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్య ప్రకాష్ ,డాక్టర్ శిరీష, డాక్టర్ బాలకృష్ణ ,డాక్టర్ సరస్వతి, డాక్టర్ ఠాగూర్, పశు వైద్య కళాశాల బృందం డాక్టర్ అమృత్ కుమార్, డాక్టర్ సురేష్ ,డాక్టర్ లత, డాక్టర్ ఆర్థిక ,డాక్టర్ హనుమ ంతరావు, డాక్టర్ అలెగ్జాండర్ ,డాక్టర్, వంశీకృష్ణ డాక్టర్ రాజశ్రీ ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమేష్ ,జ్యోతి ,డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ యశస్విని, 36 మంది పశు వైద్య కళాశాల విద్యార్థులు, స్థానిక గోపాల మిత్రలు నాగేష్ తాతి రెడ్డి గోవిందరెడ్డి ,నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు

